ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 158

ఆదివారం 8 డిసెంబర్ 2024 / చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ / HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD


## ఓటమి అంచున భారత్!

దారుణంగా విఫలమైన రోహిత్ శర్మ, కోహ్లీ






# తెలంగాణ సిగలో మరో మణిహారం

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ జాతికి అంకితం

- మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రం దిశగా అడుగులు
- 2025 మార్చినాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి
- 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తికి సన్నద్ధం
- జాతికి అంకితంచేసిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** తెలంగాణ సిగలో మరో మణిహారం చేరింది. విద్యుత్తు సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలువనుంది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో దేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అవతరించింది. దేశ విద్యుత్ రంగానికి దేశానికి కలికితురాయిగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి జాతికి అంకితం చేశారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపమైంది. రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరాయంగా వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి మిగులు విద్యుత్తు కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఐదు యూనిట్లకు జూన్ 26, 2017న కేంద్ర పర్యావరణ శాఖ అనుమతినిచ్చింది.

మిగతా 2 లో

## పోరాటమే ఊపిరిగా ముందుకు సాగుతా

ప్రజల ఆకాంక్ష నెరవేర్చడమే నా సంప్రాప్తి

- తెలంగాణను అగ్రభాగానా నిలుపుతా
- ఏడాది పాలనలో ఎంతో సంతృప్తి
- ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ ఆసక్తికర పోస్ట్

03




# బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ సేవలు ప్రశంసనీయం

## విద్యా సేవలో తరిస్తున్న కరస్పాండెంట్లకు అవార్డుల ను అందజేసిన మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ చేస్తున్న సేవ ప్రశంసనీయమని కేంద్ర గనులు బొగ్గు శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు.నాణ్యమైన విద్యను అందించడానికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అవార్డుల ప్రధానం ఎంతో దోదపడుతుందని కేంద్రమంత్రి మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం హైటెక్స్ లో జరిగిన ట్రస్మ ఎడెక్స్ అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ విద్యారంగాన్ని సుసంపన్నం చేస్తున్నాయని ఎంతోమంది పేద విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకొని చక్కటి భవిష్యత్తును అందుకున్నారని ప్రశంసించారు. ట్రస్మా ఏర్పాటు చేసిన మూడు రోజుల ఈ కార్యక్రమం ఎంతోమంది ఔత్సాహిక కరస్పాండెంట్లకు ఎంతో దూదపడుతుందని, అదేవిధంగా కొత్తగా పాఠశాలలు ప్రారంభించాలనుకునే వారికి ప్రారంభించే వారికి ఇది చక్కటి ప్లాట్ ఫాం గా ఆయన అభివర్ణించారు.

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి

- మాజీ సీఎం కేసీఆర్‌కు మంత్రి పొన్నం ఆహ్వానం
- ఫాంహౌస్‌కు వెళ్లి ఇన్విటేషన్ ఇచ్చిన ప్రభాకర్
- సాదారంగా ఆహ్వానం పలికిన కేసీఆర్
- ఎల్లుండి సచివాలయ ప్రాంగణంలో విగ్రహావిష్కరణ



హైదరాబాద్, డిసెంబర్ 7: తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కలిశారు. ఎల్లుండి సచివాలయం ప్రాంగణంలో జరగనున్న తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించారు. ముందుగా సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి

మిగతా 2 లో

# మీ పోరాటానికి అండగా ఉంటాం

## ప్రభుత్వం వేధింపులను మానుకోవాలి



- బాధితుల డిమాండ్లను పరిష్కరించాలి
- లగచర్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం
- అసెంబ్లీలో లగచర్ల అంశం లేవనెత్తుతాం
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్7 : వికారాబాద్ జిల్లాలోని లగచర్ల భూసేకరణ బాధితులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తెలంగాణ భవన్లో కలిసి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తనను కలిసిన ఫార్మా సిటీ భూ సేకరణ బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లగచర్లలో

మిగతా 6 లో




# జలసమాధి

## కల్లు కోసం వెళ్లి ఐదుగురు యువకుల దుర్మరణం

- కాలువలోకి దూసుకెళ్లడంతో ప్రమాదం
- ప్రాణాలతో బయటపడ్డ మరో యువకుడు
- పోచంపల్లి పరిధి జలాల్‌పూర్ వద్ద ఘటన
- మృతులు ఎల్బీనగర్‌కు చెందిన వాసులు

తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. భూదాన్ పోచంపల్లి మండలం జలాల్‌పూర్ వద్ద కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ఘటన జరిగింది. కారు చెరువులో మునిగిపోవడంతో ఐదుగురు యువకులు మృతిచెందారు.


02



02

# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

- తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్
- ప్రజల మనోభావాలు దిబ్బతింటాయని పిటిషన్
- విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని వినతి
- హైకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!



## తెలంగాణలో మరోసారి భూకంపం

- కౌకుంట్ల మండలంలో కంపించిన భూమి
- రిక్టర్ స్కేలుపై 3.0గా నమోదు

02

# అంబులెన్స్ చోరీ

పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన దొంగ

పట్టుకునేందుకు హైవేపై పోలీసుల చేజింగ్



02

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 8 డిసెంబర్ 2024






# తెలంగాణ సిగలో మరో మణిహారం

మొదటి పేజీ తరువాయి



అదే ఏడాది అక్టోబరు 17న రూ.29 వేల కోట్ల అంచనా వ్యయంతో జెన్ కో నిర్మాణం ప్రారంభించి.. భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఇఎల్)కు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనం కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగాయి. ఒకవైపు పనులు ఊపందుకుంటున్న సమయంలోనే ప్లాంట్ నిర్మాణంలో ప్రభుత్వం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. ఈ ప్లాంట్ లో 50 శాతం దేశీయ బొగ్గును, 50 శాతం విదేశీ బొగ్గును వినియోగించాల్సి ఉండగా, దానికి విరుద్ధంగా నూటికి నూరు శాతం దేశీయ బొగ్గును వినియోగించనుందని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (%చీ+ు%)కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. మరోవైపు కరోనా మహమ్మారితో 10వేల మంది కార్మికులు స్వరాష్ట్రాలకు వెళ్లిపోవడంతో రెండేళ్ల పాటు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ సర్కార్ ఏర్పడింది. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి ఎన్జీటీ క్లియరెన్స్‌ను తీసుకోవడంతోపాటు, ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి 22 కిలోమీటర్ల పైపు లైన్ తో చేపట్టిన రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. బొగ్గు రవాణా కోసం సమీపంలో జాన్‌పహాడ్ రైల్వే క్రాసింగ్ నుంచి ప్లాంట్ వరకు రూ.100 కోట్ల వ్యయంతో 8కి.మీ రైల్వేలైన్ నిర్మించారు. ప్రతిరోజు ప్లాంట్‌కు అవసరమయ్యే 50 వేల టన్నుల బొగ్గును రామగుండం నుంచి యాదాద్రి పవర్ ప్లాంట్ కు తరలిస్తున్నారు. దక్షిణాదిలో ప్రభుత్వ రంగంలో అతిపెద్దదైన యాదాద్రి పవర్ ప్లాంట్.. మొదటి, రెండో యూనిట్ల నుంచి పూర్తి స్థాయిలో కాంతులు విరజిమ్మనుంది. ప్లాంట్ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సందర్శించి అధికారులతో ఎప్పటికప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షిస్తున్నారు. దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి గ్రిడ్?కు అనుసంధానం చేసేందుకు మార్గం సుగమమైంది. హైటెన్షన్ విద్యుత్‌లైన్ టవర్ల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ నెలాఖరులోగా మూడు యూనిట్లలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో అధికారులు పనులను యుద్ధ ప్రాతిపదికన పురోగతి సాధిస్తున్నారు. అందులో భాగంగానే మొదటి, రెండవ యూనిట్లలోని యాక్సిలరీ బాయిలరల్లో లైట్ అప్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని ఉపయోగించి అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. 275 మీటర్ల ఎత్తు గల చిమ్నీ ద్వారా వాయువును విడుదల చేస్తూ ట్రయల్ రన్ లో భాగంగా ప్రాథమిక పరీక్షలను పూర్తి చేశారు. ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తి కావడంతో విద్యుత్ కాంతులు పంచేందుకు పవర్ ప్లాంట్ సిద్ధమైంది. ప్లాంటుకు అనుసంధానంగా రైల్వేలైన్లు పూర్తికావడంతో ప్లాంట్ ద్వారా తెలంగాణకు 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో) రూ.928.52 కోట్ల అంచనాతో ఈ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిపను నిర్మించనుంది. మొత్తం 3,52,771.02 చ.మీ.ల విస్తీర్ణంలో ఈ టౌన్‌షిప్ నిర్మాణం జరగనుండగా, 2,21,903.67 చ.మీ.ల విస్తీర్ణంలో నివాస గృహ సముదా యాలతో టౌన్ షిప్ ను నిర్మించనున్నారు. పవర్ ప్లాంట్ పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించే 2025 మార్చి నాటికి వేల సంఖ్యలో ఇంజనీరింగ్ అధికారులు, ఉద్యోగులు, ఇతర కార్మికులు ఇక్కడ రాత్రింబవళు పనిచేయనున్నారు. వీరంతా తప్పనిసరిగా స్థానికంగా నివాసం ఉండాల్సి రావడంతో టౌన్‌షిపను జెన్‌కో నిర్మిస్తోంది. 11 అంతస్తుల బహుళ అంతస్తుల సముదాయాల్లో ఈ క్వార్టర్లు ఉండనున్నాయి. మరోవైపు కేసీఆర్ కలల ప్రాజెక్టు.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపం కానుంది. వివిధ రాష్ట్రాలు, సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు ముగియనున్న నేపథ్యంలో ఆ లోటును భర్తీ చేసేందుకు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఆశాదీపం కానున్నది. రాష్ట్ర విద్యుత్తు అవసరాల కోసం ఇతర రాష్ట్రాల పవర్ ప్లాంట్లతో చేసుకున్న కీలక ఒప్పందాల గడువు రెండు, మూడేండ్లలోనే ముగియనుంది. 2024- 25లో 2,284 మెగావాట్లు, 2025 -26లో 2,400 మోగావాట్ల విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు ముగుస్తాయి. వీటితో పాటు మరో 2,899 మెగావాట్ల సోలార్ విద్యుత్తు వినియోగ ఒప్పందాలు సైతం ముగియనున్నాయి. రామగుండం యూనిట్ -7కు చెందిన 87.76 మెగావాట్ల ఒప్పందం 2026 -27లో ముగియనుంది. 2028-29లో 583.9 మెగావాట్ల సింహాద్రి ఒకటో దశ ఒప్పందం ముగియనుండగా, అదే ఏడాదిలో వెయ్యి మెగావాట్ల ఛత్తీస్‌గఢ్ ఒప్పందం గడు వు సైతం 2028-29లో ముగియనుంది. ఈ నేపథ్యంలో యాదాద్రి పవర్ ప్లాంట్ రాష్ట్రాన్ని విద్యుత్తు కష్టాల నుంచి బయట పడేయనుంది. ప్లాంట్ లోని 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన రెండవ యూనిట్ ను సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ గ్రిడ్ కు అనుసంధానం చేసి ప్లాంటును జాతికి అంకితం చేశారు. ఈ నెలాఖరు నాటికి మూడు యూనిట్ల ద్వారా 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తిని ప్రారంభించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మిగతా రెండు యూనిట్లను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసి రాష్ట్రానికి వెలుగులు విరజిమ్మేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి ఉన్నారు.

## పోరాటమే ఊపిరిగా ముందుకు సాగుతా

**హైదరాబాద్, డిసెంబర్ 7 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయాక,కాంగ్రెస్ గెలవడం.. ఆపై రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించడం ఏడాది పూర్తి చేసుకుంది. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. ఈ సందర్భంగా మాజీ ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ జయంతి నవంబర్ 14వ తేదీ నుంచి మొదలు సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9వ తేదీ వరకు.. ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఈ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా జరుపుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'పోరాటాలను, ఉద్యమాలను, త్యాగాలను.. ఆత్మబలిదానాలను, ఆకాంక్షలను, ఆశయాలను... అన్నింటినీ కలిపి వీలునామాగా రాసి... డిసెంబర్ 7, 2023 నాడు.. తెలంగాణ నా చేతుల్లో పెట్టింది. తెలంగాణ వారసత్వాన్ని సగర్వంగా... సమున్నతంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను అప్పగించింది. ఆక్షణం నుంచి... జన సేవకుడిగా... ప్రజా సంక్షేమ శ్రామికుడిగా... మదిలో, విధిలో, నిర్ణయాల జడిలో... సకల జనహితమే పరమావధిగా... జాతి ఆత్మగౌరవమే ప్రాధాన్యతగా... సహచరుల సహకారంతో... జనహితుల ప్రోత్సాహంతో... విమర్శలను సహిస్తూ... విద్వేషాలను ఎదురిస్తూ... స్వేచ్ఛకు రెక్కలు తొడిగి... ప్రజాస్వామ్యానికి రెడ్ కార్పెట్ పరిచి... అవనిపై అగ్ర భాగాన ? తెలంగాణను నిలిపేందుకు... గొప్ప లక్ష్యాల వైపు నడుస్తూ...నాలుగు కోట్ల ఆశయాలను నడిపిస్తూ... నిరంతరం జ్వలించే.. ఈ మట్టి చైతన్యమే స్ఫూర్తిగా... విరామం ఎరుగక... విశ్రాంతి కోరక...ముందుకు సాగిపోతున్నాను. ఏడాది ప్రజాపాలనలో ఎంతో సంతృప్తి... సమస్త ప్రజల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేర్చడమే నా సంప్రాప్తి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి

మొదటి పేజీ తరువాయి

ఫామ్ హౌస్‌కు చేరుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి పొన్నం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించారు. ఈనెల 9న జరిగే కార్యక్రమానికి తప్పకుండా రావాలంటూ పిలిచారు. ప్రజాపాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భారాస అధినేత కేసీఆర్‌ను ప్రభుత్వం ఆహ్వానించింది. హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను, దిల్‌కుషా అతిథిగృహంలో కిషన్‌రెడ్డిని కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానపత్రాలు అందజేశారు. అనంతరం ఎర్రవెల్లికి వెళ్లి మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్‌ను ఆహ్వానించారు. మంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

**హైదరాబాద్, డిసెంబర్7 :** తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంతో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన రోజు, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు కావడంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించింది. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మన తెలంగాణ తల్లి విగ్రహం ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాగా, రాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సూచించే పాత విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ తల్లి విగ్రహం పెడుతున్నట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. అందులో మీరు ఈ లక్షణాలు గుర్తించాలి 1. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా ప్రసన్న వదనంతో ఉండే నిండు రూపం. 2. చూడగానే తెలంగాణ తల్లి మన ఇంటి ఆడబిడ్డ అవతారం ఎత్తినట్లుగా కనిపించే ముఖం. 3. మెడలో బంగారు తీగ - ఎన్ని ఆభరణాలున్నా, తెలంగాణ ఆడబిడ్డలు మెడలో ఈ తీగను తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా, ఎంతో ఇష్టంగా ధరిస్తారు. 4. కుడి చేతితో తెలంగాణ ప్రజలకు అభయహస్తం చూపుతూ, ఎడమ చేతిలో తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి, రాష్ట్రంలో వ్యవసాయానికి గల ప్రాముఖ్యతను చాటి చెబుతుంది. తెలంగాణ గ్రామీణ జీవన విధాన ప్రాముఖ్యతను, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మూల స్తంభమైన వ్యవసాయంలో ఆడబిడ్డల ప్రాముఖ్యతను చాటుతోంది 6. వస్త్రధారణలోని ఆకుపచ్చని రంగు పచ్చని పంటలను, ఎరుపు రంగు చాకలి ఐలమ్మలాంటి తెలంగాణ ధీర వనితల పోరాటానికి సంకేతం. 7. తెలంగాణ తల్లిని బిడ్డలందరూ తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నట్లుగా తెలిపే విగ్రహ పీఠం. 8. విగ్రహ పీఠంలో, తెలంగాణ తల్లికి దాస్య విముక్తి కల్పించిన తెలంగాణ బిడ్డల పోరాటాలకు ప్రతీకగా బిగిసిన పిడికిళ్లు. 9. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహం.

## హయత్‌నగర్‌లో అంబులెన్స్ చోరీ

హైదరాబాద్, డిసెంబర్ 7: హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్‌లో 108 అంబులెన్స్ చోరీ చేసి ఓ దొంగ హల్‌చల్ చేశాడు. హయత్‌నగర్‌లోని ఓ దవాఖాన వద్ద ఆపి ఉన్న 108 అంబులెన్స్‌ను చోరీ చేసి పరారయ్యాడో దొంగ. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. దీంతో అంబులెన్స్ సైరన్ మోగిస్తూ అతివేగంతో విజయవాడ వైపు పరారయ్యాడు. ఈ క్రమంలో చిట్యాల వద్ద పట్టుకునేందుకు ప్రయత్నించగా ఏఎస్ జాన్ రెడ్డి వ్యక్తిని ఢీకొట్టి పారిపోయాడు. అనంతరం కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద గేటును ఢీకొట్టి వేగంగా దూసుకెళ్లాడు. అయితే సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద రోడ్డుపై లారీలు అడ్డంగా పెట్టిన పోలీసులు.. చివరికి దొంగను పట్టుకున్నారు. నిందితుడిపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నట్టు గుర్తించారు. కాగా, జాన్‌రెడ్డి తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.


## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

**ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



హైదరాబాద్,డిసెంబర్7 : మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.

## తెలంగాణలో మరోసారి భూకంపం



**హైదరాబాద్,డిసెంబర్7 :** తెలంగాణను మరోసారి భూప్ర కంపనలు వణికించాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 1.22 గంటల ప్రాంతంలో కొద్ది సెకండ్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. కౌకుంట్ల మండలం దాసరిపల్లి సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని ప్రభావంతో కృష్ణ పరివాహక ప్రాంతంలో, జూరాల ప్రాజెక్టుకు ఎగువ, దిగువన ప్రాంతాల్లో భూప్రకంపలు వచ్చాయి. మూడు రోజుల కిందట కూడా తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంనపలు సంచలనం సృష్టించాయి. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో వచ్చిన ఈ భూకంపం కారణంగా తెలంగాణలోని హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, నల్గొండ, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఏడు సెకండ్ల దాకా భూ ప్రకంపనలు వచ్చాయి. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కేంద్రానికి చుట్టూ 232 కిలోమీటర్ల పరిధిలో దాని ప్రభావం కనిపించినట్టు పేర్కొన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇంతకుముందు 2018లో చివరిసారిగా తెలంగాణలో భూమి కంపించింది. కాగా 5 కన్నా అధిక తీవ్రతతో దక్షిణ భారతంలో భూమి కంపించడం 55 ఏండ్ల తరువాత అదే మొదటిసారి. భూకంపాలు సంభవించే ప్రాంతాలను, వాటి తీవ్రత దృష్ట్యా జోన్2, జోన్-3, జోన్-4, జోన్-5గా నాలుగు జోన్లుగా విభజించారు. జోన్-5 అత్యంత భూకంప క్రియాశీల ప్రాంతం. అతితక్కువ తీవ్రత కలిగిన ప్రాంతం జోన్-2. ప్రస్తుతం తెలంగాణ అతి తక్కువ స్థాయి భూకంపాలు సంభవించే జోన్-2లో ఉంది. గోదావరి పరివాహక ప్రాంతంలో ఫాల్ట్ జోన్ ఉంది. ఇది భూకంపానికి కారణమవుతుంది. ఫాల్ట్ జోన్ అంటే భూమి అంతర్భాగంలో రెండు బ్లాకులు ఒకదానితో ఒకటి అకాస్మాత్తుగా జారిపోయే ప్రదేశం. ఒక్కోసారి అంతర్భాగంలో సర్దుబాటుల కారణంగా విడుదలయ్యే అపారమైన శక్తి భూకంపాలుగా వస్తుంది. గోదావరి బేసిన్‌లో పలు చోట్ల పగుళ్లు, లోపాటు ఉన్నట్లు భూకంప శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇదే ఈ ప్రాంతంలో భూకంపాలకు కారణమవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

### స్వల్పకాలంలోనే మూడుసార్లు భూకంపం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 7 :** హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని వరుస భూకంపాలు వణికించాయి. మండి జిల్లాలో శనివారం తెల్లవారుజామున 2:26 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. వరుస ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నిద్ర నుంచి ఉలిక్కిపడి లేచి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, స్వల్ప స్థాయిలోనే ప్రకంపనలు నమోదు కావడంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భూకంపం సంభవించింది. మహబూబ్ నగర్ జిల్లాలోని కౌకుంట్లలో 3.0 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి.

# కల్లు కోసం వెళ్లి ఐదుగురు యువకుల దుర్మరణం

**భువనగిరి, డిసెంబర్ 7:** తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. భూదాన్ పోచంపల్లి మండలం జలాల్‌పూర్ వద్ద కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ఘటన జరిగింది. కారు చెరువులో మునిగిపోవడంతో ఐదుగురు యువకులు మృతిచెందారు. పోలీసులు వారి మృతదేహాలను వెలికితీశారు. మృతులు హైదరాబాద్ హయత్‌నగర్‌లోని ఆర్టీసీ కాలనీకి చెందిన హర్ష, దినేశ్, వంశీ, బాలు, వినయ్‌గా గుర్తించారు. మణికంఠ అనే యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. మృతులంతా 22 నుంచి 25 ఏండ్లలోపు వారున్నారు. మృత దేహాలను భువనగిరి ప్రభుత్వాసుపత్రికి



తరలించారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు యువకులున్నారు. మణికంఠ యాదవ్ అనే వ్యక్తి కారు అద్దాలు పగులగొట్టి సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. కాగా, వీరు హైదరాబాద్ నుంచి భూదాన్ పోచంపల్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా 20 నుంచి 21 ఏళ్ల వయసులోపు వారే. శుక్రవారం రాత్రి ఇంట్లో నుంచి బయలుదేరి మద్యం తాగారు. తెల్లవారుజామున ఈతకల్లు కోసం పోచంపల్లికి వచ్చినట్టు సమాచారం. మద్యం మత్తులోనే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై భూదాన్ పోచంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 8 డిసెంబర్ 2024





# బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ సేవలు ప్రశంసనీయం

## విద్యా సేవలో తరిస్తున్న కరస్పాండెంట్లకు అవార్డుల ను అందజేసిన మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ చేస్తున్న సేవ ప్రశంసనీయమని కేంద్ర గనులు బొగ్గు శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు.నాణ్యమైన విద్యను అందించడానికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అవార్డుల ప్రధానం ఎంతో దోదపడుతుందని కేంద్రమంత్రి మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం హైటెక్స్ లో జరిగిన ట్రస్మ ఎడెక్స్ అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ విద్యారంగాన్ని సుసంపన్నం చేస్తున్నాయని ఎంతోమంది పేద విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకొని చక్కటి భవిష్యత్తును అందుకున్నారని ప్రశంసించారు. ట్రస్మా ఏర్పాటు చేసిన మూడు రోజుల ఈ కార్యక్రమం ఎంతోమంది ఔత్సాహిక కరస్పాండెంట్లకు ఎంతో దూదపడుతుందని, అదేవిధంగా కొత్తగా పాఠశాలలు ప్రారంభించాలనుకునే వారికి ప్రారంభించే వారికి ఇది చక్కటి ప్లాట్ ఫాం గా ఆయన అభివర్ణించారు. అంతేకాకుండా ప్రధానమంత్రి మోదీ తీసుకొచ్చిన నూతన విద్యా విధానం వ్యాప్తికి ప్రైవేట్ పాఠశాలలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. **30** ఏళ్ల తర్వాత భారతీయ విద్యా వ్యవస్థలో సరికొత్త మార్పులకు శ్రీకారం పలికిన ఘనత ప్రధానమంత్రి మోడీకి దక్కిందని ఆయన ప్రశంసించారు. భారతీయత సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం పాఠశాలలు పట్టుగొమ్మలుగా ఉపయోగపడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రపంచంలో భారతీయత ఇనుమడిస్తున్నదని... భారతీయత గొప్పదనం తేటతెలమవుతున్నదని భారత దేశంలో విద్యను అర్జించడానికి వచ్చే విదేశీయుల సంఖ్య పెరగబోతుందని ఆయన జోష్యం చెప్పారు. రానున్న రోజుల్లో భారతీయ విద్య మరింత బలోపేతం అవుతుందన్న ఆశాభవాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రధానమంత్రి తీసుకుంటున్న అనేక చర్యల వల్ల విదేశాల్లో విద్యావ్యవస్థకు ఇండియా బ్రాండ్ అంబాసిడర్ గా మారుతున్నదని ఆయన వివరించారు. ఎంతో తక్కువ ఫీజులు తీసుకుంటూ ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ ప్రశంసనీయమని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాదుల మధుసూదన్ మాట్లాడుతూ విద్యా ప్రపంచంలో బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ పాత్ర విశిష్టమైనదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో **55** శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రోత్సాహకాలు ఇచ్చినట్లయితే ఇంకా సమర్ధవంతంగా పాఠశాలల నిర్వహించే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ సి వీరేందర్, ప్రీ ప్రైమరీ పై సోనాలి రవి ఆంధ్రూస్, పిల్లలకు ఉత్సాహం కలగడానికి తీసుకోవాల్సిన చర్యలను వైజాగ్ వండర్ కిడ్స్ రామానాయుడు లు మూడు సెషన్ ల ద్వారా అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, విద్యారత్న, గ్రీన్ అంబాసిడర్, ట్రస్మా సలహాదారులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్, హైదరాబాద్ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సయ్యద్, వేదం శ్రీనివాసరెడ్డి యాదాద్రి జిల్లా అధ్యక్షులు అచ్చయ్య, రాష్ట్ర నాయకులు బండిరాజుల శంకర్ ఈదర శ్రీనివాస్ రెడ్డి రామ్ రెడ్డి తోపాటు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన తస్మా కరస్పాండెంట్లు పాల్గొన్నారు.










## గొట్టిపర్తి భాస్కర్ కు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: మూడు దశాబ్దాలుగా క్వాలిటీ ఎడ్యుకేషన్ కు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన యాదగిరిగుట్ట ఎస్.వీ.ఎన్ ను ప్రగతి పథంలో నడిపిస్తున్న ఎస్వీఎన్ డిజిటల్ హైస్కూల్ స్థాపకులు గొట్టిపర్తి భాస్కర్ కు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు వరించింది. శనివారం హైటెక్స్ లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాదుల మధుసూదన్ ల చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు.

వేలాది మంది పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ వారికి అండగా నిలుస్తున్న సందర్భంగా భాస్కర్ అవార్డుకి ఎంపికయ్యారు. శనివారం హైటెక్స్ లో జరిగిన ట్రస్మా-ఎడెక్స్ అవార్డుల కార్యక్రమంలో స్కూల్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న ఎస్.వీ.ఎన్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్ ను పలువురు అభినందించారు. కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి కూడా భాస్కర్ చేసిన సేవలను ప్రశంసించి అభినందించారు. యాదాద్రి జిల్లాలో ఎంతో మంచి విద్యానందిస్తున్న గొట్టిపర్తి భాస్కర్, మాధురి దంపతులను కేంద్ర మంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు.























ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 8 డిసెంబర్ 2024



## మైనర్‌పై హత్యాచారం చేసిన వ్యక్తికి మరణశిక్ష

### 19 ఏళ్ల యువకుడికి మరణశిక్ష

### పశ్చిమ బెంగాల్ స్థానిక కోర్టు కీలక తీర్పు

పరగణా, డిసెంబర్ 7 : పశ్చిమబెంగాల్లోని దక్షిణ 24 పరగణాల్లో అక్టోబర్ 4న తొమ్మిదేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన 19 ఏళ్ల యువకుడికి స్థానిక కోర్టు మరణశిక్ష విధించింది. కుల్తాలీ ప్రాంతంలో నేరం జరిగిన కొన్ని గంటల్లోనే నిందితుడు ముస్తాకిన్ సర్దార్ ను అక్టోబర్ 5న తెల్లవారుజామున 3 గంటలకు అరెస్టు చేశారు. దేశాన్ని కుదిపేసిన కోల్కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్లో ఆగస్టు 9న 31 ఏళ్ల జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్య జరిగిన రెండు నెలల తర్వాత ఈ ఘటన జరిగింది. బాధిత బాలికను అత్యాచారం చేసి, దారుణంగా హింసించి హత్య చేసిన ఘటనపై స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. అక్టోబర్ 5న గ్రామస్తులు స్థానిక పోలీసులపై దాడి చేసి స్థానిక మహిష్మారీ పోలీస్ ఔట్ పోస్టులోని కొంత భాగాన్ని తగలబెట్టారు. స్థానిక తృణమూల్ కాంగ్రెస్ లోక్ సభ సభ్యురాలు ప్రతిమా మొండల్ ను బాలిక కుటుంబాన్ని కలవకుండా అడ్డుకున్నారు. నిందితుడిని ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే అరెస్ట్ చేసిన పోలీసులు అతడిపై బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) సెక్షన్ 103, 66, పోక్సో (లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ) చట్టంలోని సెక్షన్ 6 కింద కేసులు నమోదు చేశారు. బాధిత బాలిక ప్రైవేట్ ట్యుటోరియల్ క్లాసుకు హాజరై తన ఇంటికి నడుచుకుంటూ తిరిగి వెళ్తోంది. నిందితుడు ముస్తాకిన్ సర్దార్ తన సైకిల్ పై ఆమెను ఇంటి వద్ద దింపుతానని చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి, అత్యాచారం చేసి హత్య చేశాడు. సర్దార్ చిన్నారిని ఎత్తుకోవడాన్ని తాను చూశానని ఈ కేసులోని సాక్షుల్లో ఒకరు కోర్టులో చెప్పారు. ఆ వ్యక్తి సర్దార్ ను ప్రశ్నించగా కుటుంబ సభ్యుల సూచన మేరకు ఆమెను ఇంటి వద్ద డ్రాప్ చేయడానికి తీసుకువెళు _న్నానని చెప్పాడు. బాధితురాలిని ముస్తాకిన్ సర్దార్ దారుణంగా హింసించినట్లు పోస్ట్ మార్టం నివేదికలో తేలింది. బాధితురాలి శరీరంపై 38 గాయాలు కనిపించాయి. ఆమె పుర్రె పగిలిపోయింది. చేయి విరిగిపోయింది. శాస్త్రీయ ఆధారాలు, డీఎన్ఏ పరీక్షల్లో సర్దార్ ఈ దారుణానికి పాల్పడినట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటనపై పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఈ నేరంపై దర్యాప్తు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం బరూయిపూర్ పోలీసు సూపరింటెండెంట్ పలాష్ చంద్ర ధాలి నేతృత్వంలో ఎనిమిది మంది సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఆ తరువాత 61 రోజుల పాటు కోర్టులో విచారణ సాగింది. పోక్సో కోర్టు న్యాయమూర్తి సుబ్రతా ఛటోపాధ్యాయ శుక్రవారం దోషికి మరణ శిక్ష విధిస్తున్నట్లు ప్రకటించారు. శిక్షను ప్రకటించే సమయంలో దోషిలో ఎటువంటి పశ్చాత్తాపం కనిపించలేదన్నారు. దోషికి మరణ శిక్ష తో పాటు బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారాన్ని కోర్టు ప్రకటించింది. "మరణశిక్షతో మేం సంతోషంగా ఉన్నాం. అయితే దోషి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి బెయిల్ పొందవచ్చు. ఇలాంటి ఘటనలు సర్వసాధారణం" అని బాధితురాలి తండ్రి మీడియాకు తెలిపారు.

## జైలుకు వెళ్లే తొందరలో కెటిఆర్

### బాంబులు అనగానే భయంతో వణుకు : మంత్రి పొంగులేటి విమర్శలు

హైదరాబాద్,డిసెంబర్ 7 : నేను బాంబులు అనగానే కేటీఆర్ ఉలిక్కిపడ్డారు.. బాంబులు పేలతాయి అనగానే ఢిల్లీకి ఎందుకు వెళ్లారు... కేంద్ర పెద్దలతో ఏం ఒప్పందం చేసుకున్నారని ,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. జైలుకు వెళ్లడానికి కేటీఆర్‌కు ఆత్రుత ఎందుకు అంటూ హాట్ కామెంట్స్ చేశారు. తప్పు రుజువైనప్పుడు జైలుకు వెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు. నేను అమిత్ షా కాళ్లు మొక్కిన అనడానికి సిగ్గుండాలి.. నా తల్లిదండ్రుల తర్వాత నేను కేసీఆర్ కాళ్లు మాత్రమే మొక్కిన. మెడలో పార్టీ కండువా వేసి ఆ కండువాతో నా గొంతు కోశారు. ఐదేళ్లు నా రాజకీయ జీవితం నాశనం చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు పగటి కలలు మానుకోవాలని హితవుపలికారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదన్నారు. రాజీవ్ గాంధీ, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చేది లేదన్నారు. విగ్రహాలు ఉండాల్సిన చోటనే ఉన్నాయన్నారు. రైతులను యువకులను బీఆర్ఎస్ మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు రుణమాఫీ చేశామని, యువకులకు 57 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఏడాది పాలనలో తాము చెప్పని హామీలు కూడా నెరవేర్చామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## కేరళ నర్సులపై భారీ కేసులు నమోదు

కొచ్చి, డిసెంబర్7 : కేరళ నర్సులపై భారీ కేసులు నమోదు అయ్యాయి. కువైట్‌కు చెందిన గల్ఫ్ బ్యాంక్ నుంచి కోట్ల రుణం తీసుకుని ఉడాయించారు. సుమారు 1400 మంది మలయాళీలు.. దాదాపు 700 కోట్ల రుణం తీసుకుని ఎగ్గొట్టినట్లు తెలుస్తోంది. సాలరీ సర్టిఫికేట్లను గ్యారెంటీగా పెట్టి .. గల్ఫ్ బ్యాంక్ నుంచి రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై కేరళలో దర్యాప్తు మొదలైంది. ఈ నేపథ్యంలో గల్ఫ్ బ్యాంక్‌కు చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ కేరళను విజిట్ చేశారు. లా అండ్ ఆర్డర్ ఏడీజీపీకి ఆయన ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ఆధారంగా ఇప్పటికే 10 కేసులు నమోదు చేశారు. ఎర్నాకుళం, కొట్టాయం జిల్లాల్లో ఆ కేసులు నమోదు అయ్యాయి. ఒక్కొక్క నర్సు సుమారు 50 లక్షల నుంచి 2 కోట్ల వరకు రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. గల్ఫ్ బ్యాంక్ కువైట్ షేర్‌హోల్డింగ్ కంపెనీ లో మోసం జరిగినట్లు గుర్తించారు. నిందితుల్లో ఎక్కువ శాతం మంది నర్సులే ఉన్నట్లు తేలింది. డిఫాల్టర్ల వివరాలను పోలీసులకు బ్యాంకు వెల్లడించింది. ఆ వివరాల ఆధారంగా కేసులను రిజిస్టర్ చేస్తున్నారు. మూడు నెలల క్రితం బ్యాంకులో ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించారు. తొలుత చిన్న రుణాలను తీసుకుని.. వాటిని సకాలంలో చెల్లించేవారు. దీంతో బ్యాంకు నమ్మకాన్ని గెలుచుకునేవారు. 2020 నుంచి 2022 మధ్య కాలంలో ఈ ఫ్రాడ్ జరిగింది. ఆ తర్వాత భారీ మొత్తంలో లోన్ తీసుకుని .. విదేశాలకు లేదా స్వంత దేశాలకు వెళ్లిపోతున్నట్లు బ్యాంక్ ఆరోపించింది. రుణం తీసుకున్న వారి లోకల్ అడ్రెస్సులు బ్యాంక్ వద్ద ఉన్నాయి. ఆ వివరాలను పోలీసులకు అందజేశారు. చాలా ప్లాన్ ప్రకారం ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించిన బ్యాంకు అధికారులు.. ఈ కేసులో దర్యాప్తు కోసం కేరళ పోలీసుల్ని ఆశ్రయించారు.

## గంజాయి, డ్రగ్స్‌కు పిల్లను దూరంగా ఉంచాలి

### పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలి: తుమ్మల



ఖమ్మం,డిసెంబర్7 : విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా పోలీస్‌లు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఖమ్మం నగరంలో మామిళ్ళగూడెం, సారథి నగర్ కాలనీలను అనుసంధానం చేసే రైల్వే అండర్ మినీ బ్రిడ్జిని ఇవాళ(శనివారం) మంత్రి తుమ్మల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ....ఖమ్మం నగరంలో ట్రాఫిక్ కష్టాలు లేకుండా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నపుడు అండర్ బ్రిడ్జిని తాను శాంక్షన్ చేశానని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నపుడు శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. ప్రజా పాలన ఏడాదిలో అర్.యుబీ ప్రారంభోత్సవం చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఖమ్మం నగరంలో విశాలమైన రహదారులు, పార్కులు ఏర్పాటు చేశామని చెప్పారు. 500 ఎకరాలు ఉన్న వెలుగుమట్ల పార్క్‌ను ఖమ్మం నగరానికి పర్యాటక ప్రదేశంగా ల్యాండ్ మార్క్‌గా అభివృద్ధి చేశానని తెలిపారు. ఖమ్మం చరిత్ర తెలిపేలా ఖిల్లాపై రోప్‌వే ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెరుగుతున్న అర్బన్ పాపులేషన్‌కు తగ్గట్టుగా మాస్టర్ ఎ÷–లాన్ రూపొందించాలని ఆదేశించారు. ఖమ్మం నగరం పరిశుభ్రంగా విశాలమైన రహదారులు పచ్చదనంతో ఇతర నగరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. నాలాలు పూడ్చి అక్రమ కట్టడాలు నిర్మించడం వల్లే మున్నేరుకు వరద ముంపు గండం వచ్చిందని చెప్పారు. అడవులను కొట్టడం వల్లే కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. ఖమ్మం విప్లవాల పురిటిగడ్డ అన్నారు. స్వాతంత్ర సంగ్రామంలో నైజాం రజాకార్లను తరిమి కొట్టిన జిల్లా ఖమ్మం జిల్లా అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తనకు మంత్రిగా అవకాశం ఇచ్చిన ఖమ్మం ప్రజలకు తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.


# ఆర్‌ఆర్‌పై మరో ప్రత్యేక మార్గం

## రూ.80 కోట్లతో నిర్మిస్తున్న హెచ్ఎండీఏ

హైదరాబాద్,డిసెంబర్ 7 : హైటెక్ సిటీ వాసులకు శుభవార్త. కోకాపేట పేరు చెప్పగానే కోట్లకు పడగలేత్తే భూములు, అక్కడే ఓ పెద్ద నియోపొలిస్? లేఅవుట్? ఉంది. దీని నుంచి అవుటర్‌రింగ్ రోడ్డుపైకి నేరుగా వాహనాల రాకపోకలు సాగించేందుకు వీలుగా ఓ ప్రత్యేక మార్గం ఏర్పాటు అయింది. ఈ అతిపెద్ద లేఅవుట్? నుంచి ఓఆర్ఆర్‌పైకి వెళ్లేలా నాలుగు వరుసల్లో ప్రత్యేక మార్గం పనులు ఓ కొలిక్కి వచ్చాయి. ఇందుకోసం హెచ్?ఎండీఏ దాదాపు రూ.80 కోట్లను వెచ్చిస్తోంది. ఈ మార్గం పొడవు లేఅవుట్? నుంచి దాదాపు 1.27 కిలోమీటర్లు. కోకాపేటతో పాటు చుట్టుపక్కల నుంచి దాదాపు 15-20 లక్షల మంది నిత్యం అవుటర్?పైకి సులువుగా వెళ్లేలా అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో స్థిరాస్తి మార్కెట్? వృద్ధికి కూడా ఉపయోగపడుతుందని హెచ్?ఎండీఏ భావిస్తోంది. ఒకవైపు గండిపేట జలాశయం, మరోవైపు ఓఆర్?ఆర్?, అక్కడి నుంచి చూస్తే అద్భుతమైన ఫైనాన్షియల్? డిస్ట్రిక్ట్?, కనుచూపు మేరకు కనిపించే ఆకాశ హర్మ్యాలు, వాటి చుట్టూ గేటెడ్? కమ్యూనిటీలు, మధ్యలో 500 ఎకరాల్లో కోకాపేట లేఅవుట్. దీన్ని గతంలో హెచ్?ఎండీఏ అభివృద్ధి చేసింది. ఇప్పుడు ఇదే లేఅవుట్? హైదరాబాద్? మహానగరానికి సరికొత్త హాట్?స్పాట్?గా మారింది. అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యుత్తమ వసతులతో దీన్ని నిర్మిస్తున్నారు. విశాలమైన అంతర్గత రహదారులు. నగరానికి నలువైపులా వెళ్లేలా అనుసంధానదారులు, తాగునీటి వ్యవస్థ, మురుగునీటి వ్యవస్థ, ఇతర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ హెచ్?ఎండీఏ రూ.450 కోట్లు వెచ్చించి నిర్మిస్తోంది.



2023లో ఈ లేఅవుట్?లో ఎకరం రూ100 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. స్థిరాస్తి మార్కెట్?లో ఇదొక సంచలనంగా మారింది. ఇప్పటికే చాలా వరకు లేఅవుట్? సిద్ధంకాగా, ఇందులో ప్రముఖ స్థిరాస్తి సంస్థలు నిర్మాణాలను ప్రారంభించగా, కొన్ని వాణిజ్య భవనాల సముదాయాల నిర్మాణాలు కొలిక్కి వచ్చాయి. అత్యంత ఎత్తుతో కూడిన 56 అంతస్తుల భవనాలకు సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. పెద్ద పెద్ద ఐటీ కంపెనీలు, ప్రముఖ సంస్థలు, వాణిజ్య సంస్థలు ఇక్కడ నిర్మాణాలను చేపట్టాయి. భవిష్యత్తులో ఈ లేఅవుట్? ప్రాంతం అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంగా మారనుంది. నగరం నలువైపులా నుంచి ఇక్కడికి వచ్చే వారి సంఖ్య పాటు ఎయిర్?పోర్టు, ఇతర ప్రాంతాలతో అనుసంధానం చాలా ముఖ్యమైన పని. అయితే ఇప్పుడు నిర్మించిన ప్రత్యేక మార్గం అందుకు ఉపయోగపడుతుంది. కోకాపేట లేఅవుట్?లో వివిధ సంస్థలకు కేటాయింపులు, విక్రయించడం చేయగా ఇంకా 24 ఎకరాల భూమి మిగిలిపోయింది. గతంలో ఎలాంటి వసతులు లేని సమయంలోనే 45.33 ఎకరాలు వేలం వేస్తే ప్రభుత్వానికి రూ.3,319 కోట్లు ఆదాయం రాగా, ఎకరా సరాసరి రూ.73.25 కోట్లు పలికింది అప్పుడు. ఇప్పుడు అన్ని వసతులు ఉండటంతో ఈ 24 ఎకరాల భూమి ఎంత ధర పలుకుతుందో చూడాలి. ఈసారి భారీ మొత్తం రావడం ఖాయం అనిపిస్తోందని ఓ అధికారి తెలిపారు. ఇప్పటికే ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి అధికారులు పంపారు. ఆన్?లైన్?లో వేలం వేసేందుకు సర్కారు అనుమతించగానే ప్రక్రియను ప్రారంభించనున్నారు.




అభినందనలతో :
శ్రీ పద్మావతి ఇన్ఫ్రా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
సలాం తెలంగాణ పత్రిక
విజయీ భారత్ పొలిటికల్ స్ట్రాటెజీస్ (VBPS)
ఎస్ వి ఎన్ డిజిటల్ స్కూల్
రోమింగ్ న్యూస్ పత్రిక

SRI PADMAVATHI INFRA INDIA PRIVATE LIMITED
VIJAYI BHARATH POLITICAL STRATEGIES
రోమింగ్ న్యూస్ తెలుగు దినపత్రిక
SVN DIGITAL SCHOOL YADAGIRIGUTTA
సలాం తెలంగాణ

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 8 డిసెంబర్ 2024





# తుమ్మల వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపాటు

**అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం : మాజీ మంత్రి కేటీఆర్**



హైదరాబాద్, డిసెంబర్ 7 : డబ్బులు వచ్చే వ్యవసాయం చేయాలే తప్ప.. అడుక్కుతినే బతుకు వద్దంటూ రైతులను ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి, రైతును రహదారులపైకి లాగిన మీరా రైతుల గురించి మాట్లాడేదని మండిపడ్డారు. రైతుభరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో కనికట్టు చేసిన మీరా రైతుల గురించి మాట్లాడేదంటూ ధ్వజమెత్తారు. రైతులు ఎప్పుడూ ఆశపడతారు తప్ప అడుక్కోరని చెప్పారు. వారికి సమయం రాకపోదని, మీకు తగిన గుణపాఠం చెప్పకపోరంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. 'రైతే రాజు నినాదం కాదు కేసీఆర్ ప్రభుత్వ విధానం. అడగకుండానే రైతుబంధు.. అడగకుండానే రైతుబీమా.. అడగకుండానే సాగునీళ్లు.. అడగకుండానే ఉచితంగా 24 గంటల కరంటు.. అడగకుండానే 100 శాతం పంటల కొనుగోళ్లు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనతో వ్యవసాయ రంగం వెన్నువిరిగి, బతుకుదెరువు కోసం వలసబాట పట్టిన అన్నదాతలలో ఆత్మవిశ్వాసం నింపి వ్యవసాయం దండగ కాదు పండగ అని చాటిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. కరోనా విపత్తులోనూ కర్షకులకు బాసటగా నిలిచిన చరిత్ర కేసీఆర్ గారిది. ప్రతి ఊరికీ వెళ్లి పంటలు కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ గారిది. రైతుబంధును రాజకీయం చేసి, రైతుభరోసా అంటూ భ్రమలు కల్పించి, రైతుభీమాను మాయం చేసి, 24 గంటల ఉచిత విద్యుత్తును ప్రశ్నార్థకం చేసి.. పంటల కొనుగోళ్లకు పాతరవేసి సాగునీళ్లను సాగనంపి.. అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి రైతును రహదారుల పైకి లాగిన మీరా.. రైతుల గురించి మాట్లాడేది! రైతుభరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో కనికట్టు చేసిన మీరా.. రైతుల గురించి మాట్లాడేది! ఇల్లిల్లూ తిరిగి అబద్ధపు హామీలు ఇచ్చి నాడు ఓట్లు అడుక్కున్న చరిత్ర మీది. అధికారం దక్కాక ఇల్లిల్లూ తిరిగి ఎమ్మెల్యేలను అడుక్కుని, కొనుక్కున్న చరిత్ర మీది. రైతులు ఎప్పుడూ.. ఆశపడతారు తప్ప అడుక్కోరు. సమయం రాక పోదు, మీకు గుణపాఠం చెప్పక పోరు. జాగో తెలంగాణ జాగో' అంటూ కేటీఆర్ ట్వీట్ 1చేశారు.

# నిబంధనల ప్రకారం కోడెల పంపిణీ



హైదరాబాద్, డిసెంబర్ 7 : వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖల మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా దుష్ప్రచారం జరిగిందంటూ, ప్రచారంలో ఉన్న వార్తలను ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించిన విషయాన్ని మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. ఈ క్రమంలో భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మే నెలలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్ గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటి మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ మేరకు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం వుంటేనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి సురేఖ గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున మాత్రమే ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు. మూగజీవాల పై తమ ప్రభుత్వానికున్న శ్రద్ధ అటువంటిది అన్నారు. ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణను చేపడుతున్న పరిస్థితుల్లో కోడెలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వదంతులను మంత్రి కొండా సురేఖ కొట్టి పారేశారు. సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించాలని సంబంధింత అధికారులకు సూచిస్తుంటామని, కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేసారని మంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని మంత్రి కొండా సురేఖ తేల్చి చెప్పారు. రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని, అటువంటి ట్యాగ్ లున్న కోడెలు ఎక్కడా పట్టుబడలేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నిజానిజాలను వెల్లడిస్తూ నిన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో స్పష్టతనిచ్చిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్రభుత్వం హిందువుల మనో భావాలను దెబ్బతీస్తున్నదని సమాజంలో అశాంతిని సృష్టించే అసాంఘిక శక్తులను వెలికితీసి, చట్టపరంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం

- **10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు**
- **పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

కామారెడ్డి, డిసెంబర్ 7 : నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్‌లో భాగంగా ప్రాజెక్టు ను సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్‌గస్త్ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవెన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, డ్యాం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిజాజంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచినా చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పుడూ నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో (పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్‌లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునీకరిస్తామని పేర్కొన్నారు.

# కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?

**నల్గొండ,డిసెంబర్7 :** ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష నేతగా తన పాత్రను పోషించారా? బీఆర్ఎస్ హయాంలో తమ ఎమ్మెల్యేలను లాక్కుంటే వెనుకడుగు వేయకుండా పోరాడామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండి ఎంపీగా గెలిచానన్నారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌లోకి వెళ్లారని ఎద్దేవా చేశారు. నల్గొండలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని, అలా చేస్తే తెలంగాణ ముందుకు ఎలా వెళుతుందని ప్రశ్నించారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు వేస్తామని... రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ అంటూ కొట్టుకోవాలన్నారు. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ ప్రక్షాళన చేస్తానంటే బీఆర్ఎస్ నాయకులు వద్దంటున్నారని, కానీ అనుభవం కలిగిన కేసీఆర్ ఈ అంశంపై తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రక్షాళన వద్దంటే బొంద పెడతారని హెచ్చరించారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు తాను ఒక్కటే మాట చెబుతున్నానని, మీరు మారాలని, ఆలోచన చేయాలని సూచించారు. ఆ దొంగల దోస్తీ చేస్తే... ఆ దొంగల మాటలు పట్టుకుంటే మీరు కూడా అలాగే తయారవుతారన్నారు. మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం కూడా పోతుందన్నారు. ఏడాది పాలనలోనే తాము రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ప్రధాని మోదీ కానీ, కేసీఆర్ కానీ అలా చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతచారి నల్గొండ జిల్లాకు చెందిన వాడేనన్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడు సాయుధ రైతాంగ పోరాటం గుర్తుకువస్తుందన్నారు. నల్గొండలో కృష్ణాజలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులు కేసీఆర్ హయాంలో నిలిచిపోయాయని విమర్శించారు. ఉమ్మడి ఏపీ పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు ఎక్కువ అన్యాయం జరిగిందని మండిపడ్డారు. నల్గొండకు కృష్ణా జలాలు తీసుకొచ్చి నేలను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. వరి వేస్తే ఉరేసుకున్నట్లేనని కేసీఆర్ గతంలో అన్నారని, కానీ తాము మాత్రం మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. మూడ్రోజుల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. అత్యధిక ధాన్యాన్ని ఉత్పత్తి చేసి తెలంగాణ రికార్డ్ సృష్టించిందన్నారు. నల్గొండ జిల్లా భూముల్ని తడిపేందుకు కృష్ణమ్మ బిరబిరా తరలివచ్చే తరుణం ఆసన్నమైంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. నార్కట్‌పల్లిలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సిద్ధమైంది. నల్గొండ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరందించే ఈ ప్రాజెక్టుని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదాద్రి థర్మల్ స్టేషన్ లోని 800 మెగా వాట్ల యూనిట్ -2 ను ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. ఈ నేపథ్యంలో అక్కడి ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం రేవంత్ భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎంపీ రఘువీర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నరు. నల్గొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగు నీరందించడమే కాదు.. 107 గ్రామాలకు తాగునీరందించే ఈ ప్రాజెక్ట్‌కి.. ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తయింది. 2 మోటార్ల ద్వారా రిజర్వాయర్‌లో 70 శాతం నీటిని నింపారు.

అదేవిధంగా 500 కోట్ల వ్యయంతో కాలువ పనులు, మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేయనున్నట్లు.. పానగల్ నుంచి 7 కిలోమీటర్ల ఓపెన్ కాలువ, కట్టంగూరు మండలంలోని పిట్టంపల్లి దగ్గరున్న సొరంగ మార్గం నుంచి నీటిని తరలిస్తారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ నుంచి కుడి, ఎడమ కాలువలు తవ్వి.. నల్గొండ, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో.. లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తారు. సుమారు 7 వందల కోట్ల అంచనా వ్యయంలో.. దాదాపు 484 కోట్లు ప్రాజెక్ట్ నిర్మాణానికి, మిగిలిన మొత్తాన్ని భూసేకరణకు కేటాయించారు.

# అంబేడ్కర్ వర్శిటీ వీసీగా ఘంటా చక్రపాణి

**హైదరాబాద్,డిసెంబర్7 :** డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా సీనియర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి నియమితులయ్యారు. ప్రభుత్వ సిఫారసుతో ఆయన నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. దీంతో కరీంనగర్ జిల్లా వాసికి అరుదైన గౌరవం దక్కినట్లయింది. సీనియర్ ఆచార్యులైన ఆయనకు సమున్నత పదవిలో బాధ్యతలు చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఉమ్మడి జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివాదరహితుడిగా పేరొందిన చక్రపాణి గత ప్రభుత్వ హయాంలోనూ టీఎస్పీఎస్సీ చైర్మన్ గా తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించడంతో దూరవిద్యకు సేవనందించే అవకాశం లభించినట్లైంది. చక్రపాణి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2014 నుంచి 2020 వరకు తొలి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) చైర్మన్ గా పని చేశారు. కరీంనగర్ సమీపంలోని ఎల్ఎండీ నిర్మాణంలో మునిగిన యాస్వాడ గ్రామంలో ఘంటా జన్మించారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం దూళికట్టలో స్థిరపడ్డారు. యాస్వాడ, ఎలగందల్, రామగుండం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యనభ్యసించారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి, ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లారు. ఓయూలో ఎంఏ, పీహెచ్ఏ సోషియాలజీ, ఎంసీజే చేశారు. 1985లో జీవగడ్డ దినపత్రికలో పాత్రికేయుడి గా ప్రవేశించి, ఆ తర్వాత పలు పత్రికల్లో రిపోర్టర్ గా, సబ్ ఎడిటర్ గా పని చేశారు. 1990లో టీచింగ్ వైపు మళ్లారు. కాకతీయ యూనివర్సిటీలో సోషియాలజీ ప్రొఫెసర్ గా చేరారు. 1994లో అంబేడ్కర్ యూని వర్సిటీలో సోషియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరి, 2009లో ప్రొఫెసర్గా పదోన్నతి పొందారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారు. పలు సామాజిక అంశాలపై అధ్యయనాలు, రచనలు, విశ్లేషణలతో తెలంగాణ సమాజానికి సుపరిచితులుగా మారారు. 2004లో డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నక్సల్స్ తో జరిపిన శాంతి చర్చల సందర్భంగా పీస్ ఇనిషియేటివ్ కమిటీ వ్యవస్థాపకుల్లో ఘంటా ఒకరు. కాల్పుల విరమణ కమిటీకి ఆయన కన్వీనర్ గా పని చేశారు. వీసీగా చక్రపాణి నియామకంపై ఉమ్మడి జిల్లావాసులు హర్షం వ్యక్తం. చేస్తున్నారు. ఘంటా చక్రపాణి కే కాకుండా గతంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులకు కీలక పదవులు లభించాయి. వేములవాడ మండలం హన్మాజీపేటకు చెందిన డా.సి.నారాయణ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వీసీగా పని చేశారు. ఇదే మండలం మల్లారం గ్రామానికి చెందిన జి. రాంరెడ్డి దూరవిద్య పితామహుడుగా పేరు ఉంది. ఈయన ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి తొలి వీసీగా వ్యవహరించారు. అలాగే హన్మాజీపేటకు చెందిన సంకశాల మల్లేశం కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం వీసీగా ఇటీవలి వరకు కొనసాగారు. కోనరావుపేట మండలం నాగారానికి చెందిన ఆర్థిక వేత్త సీహెచ్. హనుమంతరావుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కులపతిగా బాధ్యతలు నిర్వ ర్తించారు. కొన్ని నెలల కిందట కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ విశ్వవిద్యాలయాలకు వీసీల వీసీలను నియమిం చింది. అందులోనూ సిరిసిల్ల

జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లికి చెందిన జిఎన్. శ్రీనివాస్ పాల మూరు విశ్వవిద్యాలయానికి వీసీగా నియమితుల య్యారు. తాజాగా డాక్టర్ చక్రపా ణికి వీసీగా అవకా శం దక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీగా నియమితులైన ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా తనను విసిగా నియమించినందుకు కృతజ్ఒతలు తెలిపారు. అలాగే సిఎం రేంవత్ కూడా చక్రపాణిని అభినందించారు. ఇకపోతే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి టీమ్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన దిల్ రాజు తదితరులు కూడా సిఎం రేవంత్‌ను కలిశారు.

# నిర్మాత దిల్ రాజుకు అత్యున్నత పదవి

- **తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియామకం**
- **ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

హైదరాబాద్,డిసెంబర్7 : తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ టాప్ నిర్మాత దిల్‌రాజును తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతారు. తెలుగు ఇండస్ట్రీలో భారీ చిత్రాలనే కాదు చిన్న చిత్రాలను నిర్మిస్తూ కొత్త టాలెంట్ ను ప్రోత్సహిస్తున్నారు దిల్ రాజు. తెలుగు పరిశ్రమలోకి కొత్తగా వచ్చేవాళ్లను మరింతగా ప్రోత్సహించేందుకు దిల్‌రాజు డ్రీమ్స్ పేరుతో కొత్త బ్యానర్‌ను క్రియేట్ చేశారు. ఈ పేరుతో ఓ వెబ్‌సైట్‌ను కూడా లాంచ్ చేయబోతున్నారు. డిస్ట్రిబ్యూటర్‌గా సినిమా ఇండస్ట్రీలో తన కెరీర్‌ను ప్రారంభించిన దిల్‌రాజు అసలు పేలు వెంకటరమణారెడ్డి. ఆయన సినిమా ఇండస్ట్రీతో 35 ఏళ్లకుపైగానే అనుబంధం ఉంది. అచెంలంచెలుగా ఎదిగి శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ స్థాపించి తొలిసారిగా 2003లో దిల్ అనే సినిమాను నిర్మించారు. ఆ చిత్రం భారీ విజయాన్ని అందుకోవడంతో అప్పటి నుంచి అందరూ ఆయనను దిల్‌రాజు అని పిలవడం మొదలుపెట్టారు. బాగా కలిసి వచ్చిందని ఆ పేరుతోనే ఆయన కూడా సాగిపోతున్నారు. ప్రస్తుతం 3 భారీ చిత్రాలను ఆయన నిర్మిస్తున్నారు. రామ్‌చరణ్, శంకర్ కాంబినేషన్‌లో గేమ్‌ఛేంజర్ ఒకటి అయితే... వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సంక్రాంతికి వస్తున్నాం ఇంకొకటి. నితిన్, వేణు శ్రీరామ్ కాంబోలో తమ్ముడు సినిమాను నిర్మిస్తున్నారు. ప్రభుత్వంలోని సినిమాటోగ్రఫీ మంత్రిత్వ శాఖతో కలిసి తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పనిచేస్తుంది. నాణ్యమైన సినిమాలను ప్రోత్సహించి పరిశ్రమ విస్తరణకు పని చేస్తుంది. చలనచిత్ర పరిశ్రమ సమగ్ర, సమర్థవంతమైన అభివృద్ధిని ప్లాన్ చేయడం, ప్రోత్సహించడం సినిమాలో నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడే దీనికి ఉన్న ముఖ్య లక్ష్యం. తెలుగు సినిమా పరిశ్రమ నుంచి పాన్ ఇండియా చిత్రాలు భారీగా రూపుదిద్దుకుంటున్న ఈ తరుణంలో దిల్‌రాజ్ నియామకం చిత్ర పరిశ్రమకు మరింత మేలు చేస్తుందని సినీ జనం అంచనా వేస్తున్నారు. నిర్మాతగా అద్భుతాలు చేసిన దిల్‌రాజు ఇప్పుడు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మరింతగా పరిశ్రమకు ఉపయోగపడతారని అంటున్నారు. అందుకే ఆయన నియామకాన్ని టాలీవుడ్ స్వాగతిస్తోంది.

# కాంగ్రెస్ అంటేనే ఏమార్చడం

- **పచ్చటి పొలాల్లో చిచ్చుపెడుతున్న రేవంత్**
- **ప్రజాపాలన కాదు.. నిర్బంధ పాలన**
- **మాజీ మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్, డిసెంబర్ 7 :**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారని విమర్శించారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేంత్‌రెడ్డి.. మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్ధతా అని నిలదీశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ట్రిపుల్ ఆర్ బాధితులు, రైతులు హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా విషయంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత మాట తప్పిన వైఖరిని ఆయనకు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరూ తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పి, నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, భూసేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని బాధను వెలిబుచ్చారు. భూసేకరణ చట్టం అమలు చేయకుండా, తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు. తమ సమస్య పట్ల ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'ఉత్తర దిక్కు ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రియాంకా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గం. ఆర్ఆర్ఆర్ ఏర్పాటు విషయంలో ఉత్తర భాగంలో 40 కిలోమీటర్లకు బదులుగా 28 కిలో మీటర్లను పరిగణనలోకి తీసుకోవడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పట్టణం మధ్య నుంచి రోడ్డు వెళ్లడంతో మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నది. బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నా ప్రభుత్వం కనికరించడం లేదు. చౌటుప్పల్ వద్ద జంక్షన్ రింగు గతంలో 78 ఎకరాల్లో ఉంటే ఇప్పుడు 184 కు పెంచడం వల్ల పేదల భూములు, ప్లాట్లు కోల్పోతున్నారు. దీనికిగాను నష్టపరిహారం కూడా తక్కువ చెల్లిస్తున్నారు. ఎంపీగా ఉన్నపుడు కోమటి రెడ్డి.. బాధితులతో కలిసి ఆర్ఆర్ఆర్‌ను మార్చాలని, రాయగిరి, చౌటుప్పల్ రైతులతో కలిసి ధర్నాలు చేశారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ అలైన్‌మెంట్ మార్చుతామని హామీలు ఇచ్చారు. కానీ, ఇప్పుడేమో అదే పోలీసు బలగాలతో, నిర్బంధంగా రోడ్డుకు 28 కిలోమీటర్ల పరిధిలోనే సర్వే చేయించి, ఒప్పంద పత్రాల మీద సంతకాలు పెట్టాలని బలవంత పెట్టడం దుర్మార్గం. రైతులను కాదని సర్వేలు నిర్వహించడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం సిగ్గుటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడం. నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారు. నాడు ట్రిపుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్పు అన్నారు నేడు మాట మార్చి, నిర్బంధాల మధ్య భూసేకరణ కొనసాగిస్తున్నారు. రేవంత్ రెడ్డి.. మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్ధతా?. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక గాంధీతో.. ఆర్ఆర్ఆర్ భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పించారు. కానీ, అధికారంలోకి రాగానే బాధితుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. వేధిస్తూ దాడులకు దిగుతున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 8 డిసెంబర్ 2024





# 30 ఏళ్లలో 4 లక్షల రైతు ఆత్మహత్యలు



సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశం లో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకున్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును ఈ నివేదిక సోదా హరణంగా వివరించింది. అన్నదాతలే గోసతీస్తుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మి కుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. గత నెల రెండవ తేదీన పంజాబ్-హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్-హర్యానా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి రూపొందించిన ఈ నివేదికలో అనేక షాకింగ్ విషయాలను పేర్కొంది. ముప్పయి సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ కమిటీ తేల్చింది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు కమిటీ వచ్చింది. ఇవి అధికారిక లెక్కలే కావడంతో వాస్తవంలో ఈ బలవన్మరణాలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది. జాతీయ సర్వేతో పాటు నాబార్డు నివేదికలు, గ్రామీణ భారతంలోని వ్యవసాయ కమతాలు, పశుసంపదకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ రికార్డులను పరిశీలించి రైతుల ఆదాయంపై ఈ నిర్ధారణకు వచ్చిన కమిటీ 'ఇంత తక్కువ ఆదాయంతో జీవనాన్ని కొనసాగించడం అసాధ్యం. ఇదే వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది' అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం కార్మికుల్లో 46 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని, ఆదాయంలో వారి వాటా కేవలం 15 శాతమేనని తెలిపింది. వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులుగా ఉన్న వారు, జీతం లేకుండానే కుటుంబం తరఫున రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉందని కమిటీ పేర్కొనడం గమనార్హం. ఇది ఏదో రూపంలో కొనసాగుతున్న వెట్టిచాకిరీకి నిదర్శనం.మ సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగం దేశ వ్యాప్త ఆందోళనకు తిరిగి సిద్ధమౌతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత నంతరించుకుంది. కొన్ని సంవత్సరాలుగా రైతాంగం ఏదైతే చెబుతుందో దాదాపుగా అవే అంశాలు అంతే తీవ్రతతో ఈ నివేదికలోనూ కనిపించడం క్షేత్రస్థాయిలో నెలకొన్న దుస్థితికి దర్పణం పడుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం రైతుల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలి. సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిన, రైతాంగం ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధరకు చట్టబద్దత, రుణ మాఫీ వంటి చర్యలకు తక్షణం శ్రీకారం చుట్టాలి.

## తెలంగాణకు మోదీ సర్కార్ ఏం చేసిందో చెప్పాలి

- గత ప్రభుత్వం అడగలేదనే నెపంతో దాట వేసే ధోరణి
- మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్7 :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది అయిన సందర్భంగా ఓ వైపు ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తోంది. ఇదే సమయంలో పాలకపక్షం వైఫల్యాలపై బీజేపీ సరూర్ నగర్‌లో బహిరంగ సభకు ప్లాన్ చేసింది. ఈ క్రమంలో బీజేపీపై రు-సరుసలాడారు మంత్రి పొన్నం ప్రభాకర్. చారిత్రాత్మక ప్రాంతం చార్మినార్ నుంచి బీజేపీపై పలు ప్రశ్నలు సంధించారు మంత్రి పొన్నం. గడిచిన 11 ఏళ్లలో తెలంగాణకు మోదీ సర్కార్, ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకి ఏమి ఇవ్వక పోగా, గత ప్రభుత్వం అడగలేదనే నెపంతో దాట వేసే ధోరణిని తప్పుబట్టారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా మొన్న వరదలు వచ్చినప్పుడు నష్ట పరిహారం ఇవ్వకుండా తెలంగాణపై వివక్ష చూపలేదా అంటూ సూటిగా ప్రశ్నించారు. గతంలో ఆర్కియాలజీ-టూరిజం మంత్రిగావున్న కిషన్‌రెడ్డి మీ ముద్ర ఏది? హైదరాబాద్ నగరానికి ఏం చేశారనేది సరూర్ నగర్ సభలో చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ అంటే చెరువులకు కేరాఫ్ అని, దాన్ని బాగు చేసుకోవడం తమ బాధ్యతగా చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం కేంద్రాన్ని అన్నిరకాలుగా తెలంగాణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కానీ ఎలాంటి చలనం లేదన్నారు. ముమ్మాటికీ తెలంగాణ ప్రయోజనాలకు నెరవేరుస్తున్నామని చెప్పుకొచ్చారు.

## ఇకపై అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు

- టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్
- సన్నాహాలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్,డిసెంబర్7 :** ఇకపై తెలంగాణలో అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు లభించనున్నాయి. టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఈ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్‌ను ప్రభుత్వం 300 రూపాయలకే ఇవ్వనుంది. ఈ కనెక్షన్ ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న టీవీని కంప్యూటర్ మాదిరిగా వినియోగించుకోవచ్చు. దీని ద్వారా టీవీలోనే ప్రత్యేక వెసులబాటును కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. 20 ఎంబిబిఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ కనెక్షన్ అందివ్వనుంది ప్రభుత్వం. ఇందులో పలు తెలుగు ఓటీటీలు కూడా అందుబాటులో ఉంటాయి. మొదటి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2096 కి పైగా గ్రామపంచాయతీలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. వీటితోపాటు 30 వేలకు పైగా ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు టీ ఫైబర్ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. తొలి దశలో తెలంగాణలోని పలు జిల్లాలలో టీ ఫైబర్ ట్రయల్ సేవలను ప్రారంభించనుంది. సీఎం రేవంత్ రెడ్డి మీదగా టీ ఫైబర్ ట్రైల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా ఈ తరహా పథకానికి శ్రీకారం చుట్టారు. సాధారణ స్పీడ్ తో పాటు హై స్పీడ్ సేవలను సైతం గ్రామీణ స్థాయి ప్రజలకి ప్రభుత్వం అందించనుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం భారత్ నెట్ పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం టి ఫైబర్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు అత్యంత తక్కువ ధరకు ఇంటర్నెట్ సేవలను అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. తొలి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాలోని పలు గ్రామాలకు ఈ ట్రయల్ సేవలను అందించనున్నారు%ొ%ఈ నెల 8 న సీఎం రేవంత్ రెడ్డి ఈ సేవల్ని ప్రారంభించనున్నారు. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు అధికారులు మ్యాప్ రెడీ చేశారు.

# కాంగ్రెస్ పాలనపై అప్పుడే బోర్

- మళ్లీ అధికారం బీఆర్ఎస్‌కే ఓ సర్వే ప్రతినిధి వెల్లడి
- షార్ట్‌ఫిల్మ్ ప్రివ్యూ కార్యక్రమంలో మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్7 : కాంగ్రెస్ పాలనపై ప్రజలకు అప్పుడే బోర్ కొట్టిందని, మళ్లీ అధికారం కేసీఆర్‌కే దక్కుతుందని ఓ సర్వే ప్రతినిధి చెప్పినట్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఇవాళ నా వద్దకు ఓ సర్వే ప్రతినిధి వచ్చి.. ఈ ఏడాది పాలన గురించి విశ్లేషణాత్మకంగా చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే ఎలా ఉంటుందో చెప్పారు. ఆయన చెప్పిన మాట ఏంటంటే.. సహజంగా ఏ ప్రభుత్వం మీద అయినా మూడు, నాలుగేండ్ల తర్వాత కోపం వస్తది.. తెలంగాణ ప్రజలకు ఓపిక పట్టే గుణం ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏడాదిలోనే మనసు విరిగింది. కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలు చేస్తున్నారో దీన్ని తప్పకుండా కొనసాగించండి.. అధికారం కేసీఆర్‌కు దక్కుతుందని చెప్పారని కేటీఆర్ తెలిపారు. గాంధీ భవన్ బోసిపోతోంది తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతోంది. లగచర్ల గిరిజన ఆడబిడ్డలు అందరూ వచ్చి తమ కుటుంబ సభ్యులను జైలు నుంచి విడిపించాలని కోరారు. వారి విడుదల కోసం లీగల్ సెల్ బృందం కష్టపడి న్యాయ పోరాటం చేస్తున్నారు. గిరిజన రైతులను బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పాను. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు కూడా ఫిర్యాదులు చేశాం. ఇక మా బకాయిలు ఇప్పించాలని మాజీ సర్పంచ్‌లు అడిగారు. ఆశా వర్కర్లు మా గురించి అసెంబ్లీలో మాట్లాడాలని కోరుతున్నారు. ఈ ఒక్కరోజే అందరూ తెలంగాణ భవన్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారని కేటీఆర్ తెలిపారు. సూటిగా, సుత్తి లేకుండా సామాన్యుడికి అర్థమయ్యే విధంగా నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్‌లో స్పష్టంగా చెప్పారు. గుండెకు తట్టే విధంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు రగిలిపోతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను లేవనెత్తుతాం. ప్రజల తరఫున ప్రభుత్వంపై తప్పకుండా పోరాటం చేస్తాం. మనకు అధికారం మాత్రమే పోయింది.. పోరాట యావ, చేవ పోలేదు. ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు.. పెరిగింది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మీ పోరాటానికి అండగా ఉంటాం



మొదటి పేజీ తరువాయి

భూసేకరణ రద్దు అయ్యేదాకా తమ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం తగదన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు వేధింపులను నిలిపివేయాలని కోరారు.అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల భూ సేకరణ బాధితుల డిమాండ్లను లేవనెత్తుతామని కేటీఆర్ తెలిపారు. భూముల కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న బాధితులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. గిరిజనులు, పేద రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ బాధితుల తరఫున నిలబడుతుందని స్పష్టం చేశారు. లగచర్ల బాధితులు చేసిన పోరాటంకు తలవంచి ప్రభుత్వం దిగి వచ్చిందని, నోటిఫికేషన్ రద్దు చేసుకుందన్నారు. కానీ మరోసారి అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం మానుకోవాలని, నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజల అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఇకనైనా నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూములను వదిలి, సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరించి ఫార్మా పరిశ్రమల కోసం ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. గిరిజనుల భూములు గుంజుకోవడం రేవంత్ రెడ్డి సర్కార్ దుర్మార్గానికి నిదర్శనమని మండిపడ్డారు. జైల్లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి వంటి వారి తరఫున, అక్రమంగా కేసులతో జైల్లో ఉన్న బాధితుల తరఫున, న్యాయపోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం లగచర్లలో ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ మొదలుపెట్టింది. ఈ క్రమంలో లగచర్లకు వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులపై ప్లాన్ ప్రకారం దాడి జరిగింది. వారి వాహనాలపై రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, మరికొందర్ని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టింది. నిందితులు సంగారెడ్డి జైలులో ఉన్నారు. రైతులు ధర్నాలు, ఆందోళన చేయడంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఫార్మా సిటీ నోటిఫికేషన్ రద్దు చేసింది. అక్కడ ఇండస్ట్రీయల్ కారిడార్ వస్తుందని, ఫార్మా సిటీ కాదని మరో కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంతో రైతుల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.

## మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

- ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్,డిసెంబర్7 : మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.

## మరో 15 ఏళ్లు మాదే అధికారం

**ఏడాది పాటు అద్భుతమైన పాలన**
**రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధం**
**తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్,డిసెంబర్7 :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంది. నేతలంతా విజయోత్సవాలు చేసుకున్నారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. ఈ ఐదేళ్ళు కాదు.. రానున్న మరో పదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. తెలంగాణలో ప్రభుత్వం కొలువు తీరి ఏడాది సందర్భంగామాట్లాడారు. ఏడాది పాటు అద్భుతమైన పాలన అందించామన్నారు. రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. వాటిని త్వరలో అమలు చేస్తామన్నారు. మా ప్రభుత్వానికి ఇప్పటికైతే ఐదుకి 4. 5 మార్కులు ప్రజలు ఇస్తున్నారని వివరించారు.ఈసారి గ్రేటర్‌లో కాంగ్రెస్‌దే హవా ఉండబోతోందన్నారు టీపీసీసీ. లోకల్ బాడీ ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్ళు కాదు రానున్న 10 నుంచి 15 ఏళ్లు సుస్థిరంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని నమ్ముతున్నామని మనసులోని మాట బయటపెట్టారు. విప్‌లు, ఎమ్మెల్సీలు, నామినేట్ పోస్ట్ విషయంలో సామాజిక న్యాయాన్ని పాటించామని తెలిపారు. ఉద్యమం నుంచి ఉద్భవించిన తెలంగాణకి ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని వివరించారు. బతుకమ్మను తొలగించామని, దాన్ని వాళ్ళ పేటెంట్‌గా బీఆర్ఎస్ సీన్ చేసే ప్రయత్నం చేస్తోందన్నారు.వెలమ సామాజిక వర్గంపై షాద్ నగర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతంగా చూస్తున్నామని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. కులం గురించి మతం గురించి వేరొక వ్యక్తి గురించి మాట్లాడటం ఎట్టి పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ సమర్థించదన్నారు. ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చించి షాద్‌నగర్ ఎమ్మెల్యేను వివరణ ఇవ్వమని కోరామని, ఇవాళ లేదా రేపు గానీ సమాధానం ఇస్తారన్నారు. మంత్రి కొండా సురేఖ గతంలో నాగార్జున ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యలు వివరణ ఇచ్చారని, ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా గట్టిగా చర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు అన్ని హామీలు పూర్తి చేశామని, త్వరలో మరికొన్ని హామీలు త్వరలోనే నెరవేర్చబోతున్నా మన్నారు. ప్రచారంలో ముందుకు వెళ్లే విధంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశామన్నారు. ఏడాది పాలన హ్యాపీగా ఉందన్నారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.

## దూకుడు పెంచిన బీఎస్ఎన్ఎల్..

**ఉచితంగా 500 ఛానెల్స్‌ను వీక్షించేలా ఐఎఫ్‌టీవీ సేవలు ప్రారంభం**

**హైదరాబాద్,డిసెంబర్7 :** ప్రముఖ ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎనల్ దూకుడుపెంచింది. తక్కువ ధరలో మంచి మంచి బెనిఫిట్స్‌తో కూడిన రీ ఛార్జ్ ప్లాన్స్‌ను అందిస్తూ ప్రైవేట్ టెలికం సంస్థలకు గట్టి పోటీనిస్తున్న బీఎస్ఎన్ఎల్ తాజాగా బ్రాడ్‌బ్యాండ్ ఆధారిత డిజిటల్ టీవీ సేవలను అందిస్తోంది. ఐఎఫ్‌టీవీ పేరుతో ఈ సేవలను ప్రారంభించింది. ఇప్పటికే కొన్ని ప్రదేశాల్లో ఈ సేవలు ప్రారంభం కాగా తాజాగా పంజాబ్‌లో కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందుకోసం బీఎస్ఎన్ఎల్ స్కైప్‌తో ఒప్పందం చేసుకుంది. బీఎస్ఎన్ఎల్ బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ వినియోగదారులు 500 కంటే ఎక్కువ లైవ్ టీవీ ఛానెల్స్‌ను ఉచితంగా వీక్షించే అవకాశం లభిస్తుంది. అన్ని ఛానెల్స్‌ను హెచ్‌డీ క్వాలిటీతో వీక్షించవచ్చు. దీంతో పాటు అదనంగా వినియోగదారులు 20 కంటే ఎక్కువ OTT యాప్‌లకు ఉచిత యాక్సెస్‌ను కూడా పొందొచ్చు. ఇక Skypro విషయానికొస్తే ఇది ఒక ఇంటర్నెట్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్ ప్రొవైడర్. ఇది ఇంటర్నెట్ ప్రోటోకాల్ టీవీ సర్వీస్ సర్వీస్‌ను అందిస్తోంది. పంజాబ్‌లో ఈ సేవలను తాజాగా బీఎస్ఎన్ఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ రాబర్ట్ రవి ప్రారంభించారు. ముందుగా, చండీగఢ్‌లోని 8,000 మంది BSNL భారత్ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులకు ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ సేవలతో వినియోగదారులు సెటప్ బాక్స్ లేకుండానే టీవీని వీక్షించవచ్చు. అలాగే SonyLIV, Zee5, Disney+ Hotstar వంటి 20కి పైగా ప్రముఖ OTT ప్లాట్‌ఫారమ్‌లకు కూడా ఉచితంగా యాక్సెస్ పొందొచ్చు. ఈ సేవలను పొందడానికి స్మార్ట్ టీవీలో స్కైపో యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు. అదే విధంగా బీఎస్ఎన్ఎల్ బ్రాడ్‌బ్యాండ్‌కు కనెక్ట్ అయితే సరిపోతుంది కంటెంట్ వీక్షించవచ్చు. ఇలా యూజర్లను ఆకట్టుకునే దిశగా బీఎస్ఎన్ఎల్ రోజురోజుకీ తన దూకుడును పెంచుతోంది.

## ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరింపులు

**అప్రమత్తమైన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం**

**న్యూఢిల్లీ, డిసెంబర్7 :** ప్రధాని నరేంద్ర మోదీని హత్య చేస్తామని ఒక బెదిరింపు సందేశం వాట్సాప్ ద్వారా ముంబై పోలీసులకు శనివారం అందింది. ట్రాఫిక్ పోలీస్ హెల్ప్ లైన్ కు పంపిన ఆ మెసేజ్ లో మోదీని లక్ష్యంగా చేసుకుని ఇద్దరు ఐఎస్ ఐ ఏజెంట్లు బాంబు పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు. ఒక సీనియర్ రాజకీయ నాయకుడిని చంపేస్తామని ముంబై పోలీసులకు రెండు వారాల క్రితం కూడా ఒక మెసేజ్ వచ్చింది.ప్రధాని మోదీని హత్య చేస్తామని బెదిరిస్తూ సందేశం వచ్చిన నంబర్ రాజస్థాన్ లోని అజ్మీర్ లో ఉన్నట్లు గుర్తించామని, దుండగుడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రధాని మోదీ ని హత్య చేస్తామని బెదిరిస్తూ సందేశం పంపిన వ్యక్తి మానసిక రోగి అయి ఉండవచ్చని, లేదా మద్యం మత్తులో ఉండవచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. పీఎం మోదీ ని హత్య చేస్తామని గతంలో ముంబై పోలీసులకు బెదిరింపు సందేశం వచ్చింది. గతవారం ముంబై పోలీసులకు ఒక అజ్ఞాత కాల్ వచ్చింది. ప్రధాని మోదీని చంపేయనున్నట్లు ఆ కాల్ చేసిన మహిళ హెచ్చరించింది. అనంతరం, ఆ 34 ఏళ్ల మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని, ఆమె నేపథ్యాన్ని పరిశీలిస్తున్నారు. గత బుధవారం ఉదయం 9.13 గంటలకు ముంబై మెయిన్ పోలీస్ కంట్రోల్ రూమ్ కు ఓ మహిళ ఫోన్ చేసి పీఎం మోదీని చంపేందుకు కుట్ర పన్నారని, అందుకు ఆయుధం సిద్ధంగా ఉందని చెప్పినట్లు పోలీసులు తెలిపారు.





# ఓటమి అంచున భారత్!

## దారుణంగా విఫలమైన రోహిత్ శర్మ, కోహ్లీ

- మ్యాచ్‌పై పట్టు బిగించిన ఆసీస్
- 157 పరుగుల భారీ ఆధిక్యం
- భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లకు 128 పరుగులు

ఆస్ట్రేలియాతో జరుగుతున్న పింక్ బాల్ టెస్ట్‌లో టీమిండియా ఓటమి అంచున నిలిచింది. అద్భుతమైన బ్యాటింగ్, అసాధారణ బౌలింగ్‌తో ఈ మ్యాచ్‌పై ఆసీస్ పట్టు బిగించింది. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ(6), మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ(11) దారుణంగా విఫలమయ్యారు. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 24 ఓవర్లలో 5 వికెట్లకు 128 పరుగులు చేసింది. క్రీజులో రిషభ్ పంత్(28 బ్యాటింగ్), నితీష్ కుమార్ రెడ్డి(15 బ్యాటింగ్) ఉన్నారు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్కాట్ బోలాండ్, ప్యాట్ కమిన్స్ రెండేసి వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్ ఓ వికెట్ పడగొట్టాడు. అంతకుముందు ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 87.3 ఓవర్లలో 337 పరుగులకు ఆలౌటైంది. దాంతో ఆ జట్టుకు 157 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. ఆసీస్ బ్యాటర్లలో ట్రావిస్ హెడ్(141 బంతుల్లో 17 ఫోర్లు, 4 సిక్స్‌లతో 140) విధ్వంసకర సెంచరీతో చెలరేగగా.. మార్నస్ లబుషేన్(126 బంతుల్లో 9 ఫోర్లతో 64) హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(4/98), జస్‌ప్రీత్ బుమ్రా(4/61) నాలుగేసి వికెట్లు తీయగా.. నితీష్ కుమార్ రెడ్డి, రవిచంద్రన్ అశ్విన్ చెరో వికెట్ పడగొట్టారు. భారత్ ఇంకా 29 పరుగుల వెనుకంజలో ఉంది. ఇక రెండో రోజు ఆటలో టీమిండియా పూర్తిగా తేలిపోయింది. మూడు సెషన్లలో ఆసీస్ ఆధిపత్యమే నడిచింది. మూడో రోజు ఆటలో పంత్, నితీష్ కుమార్ రెడ్డి అద్భుతం చేస్తే తప్పా ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి నుంచి గట్టెక్కదు. 86/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఆసీస్‌కు శుభారంభం దక్కలేదు. టీమిండియా స్టార్ పేసర్ బుమ్రా అద్భుత బౌలింగ్‌తో.. ఓవర్‌నైట్ బ్యాటర్ నాథన్ మెక్‌స్వీనీ(39)తో పాటు స్టీవ్ స్మిత్(2)ను పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో లబుషేన్, ట్రావిస్ హెడ్ కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 55 పరుగుల భాగస్వామ్యంతో పాతుకుపోయిన ఈ జోడీని నితీష్ కుమార్ రెడ్డి విడదీసాడు. లబుషేన్‌ను జైస్వాల్ సాయంతో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి మిచెల్ మార్ష్ రాగా.. ట్రావిస్ హెడ్ 63 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో ఆసీస్ 200/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే మిచెల్ మార్ష్(9)ను అశ్విన్.. ఔట్ చేయగా.. మరోవైపు ట్రావిస్ హెడ్ భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. వన్డే తరహా బ్యాటింగ్‌తో బౌండరీల మోత మోగించాడు. ఈ క్రమంలో అతను 111 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో అలెక్స్ క్యారీ(15)ని సిరాజ్ ఔట్ చేయడంతో 6వ వికెట్‌కు నమోదైన 74 పరుగుల భాసగ్వామ్యానికి తెరపడింది. సెంచరీ అనంతరం ట్రావిస్ హెడ్ మరింత దూకుడుగా ఆడాడు. కానీ అతన్ని సిరాజ్ స్టన్నింగ్ యార్కర్‌తో క్లీన్ బౌల్డ్ చేశాడు. ప్యాట్ కమిన్స్(12)ను బుమ్రా ఔట్ చేయడంతో ఆసీస్ 332/8 టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్ తొలి బంతికే మిచెల్ స్టార్క్‌ను



క్యాచ్ ఔట్ చేసిన సిరాజ్.. తన మరుసటి ఓవర్‌లో స్కాట్ బోలాండ్(0)ను క్లీన్ బౌల్డ్ చేసి ఆసీస్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. 157 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా వరుసగా వికెట్లు కోల్పోయింది. ఆసీస్ వ్యూహాలను పసిగట్టలేక వికెట్లను పారేసుకుంది. కేఎల్ రాహుల్(7)తో మొదలైన భారత వికెట్ల పతనం.. రోహిత్ శర్మ(6)వరకు కొనసాగింది. ఆచితూచి ఆడిన యశస్వి జైస్వాల్(24), శుభ్‌మన్ గిల్‌లు కూడా పెవిలియన్ చేరారు. భారీ అంచనాలతో బ్యాటింగ్‌కు వచ్చిన కోహ్లీ.. మరోసారి ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బలహీనతతో మూల్యం చెల్లించుకున్నాడు. రోహిత్ శర్మ అయితే తీవ్రంగా తడబడి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. చివర్లో పంత్, నితీష్ కుమార్ రెడ్డి దూకుడుగా ఆడటంతో భారత్ మరో వికెట్ కోల్పోలేదు. కోహ్లీ, రోహిత్ మెరుగ్గా బ్యాటింగ్ చేసి ఉంటే ఈ మ్యాచ్‌లో భారత్ పై చేయి సాధించేదని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ భావిస్తున్నారు.



## క్రికెట్ చరిత్రలో అత్యంత వేగవంతమైన బాల్ వేసిన సిరాజ్

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ రెండో టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 6 నుంచి భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతోంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత జట్టు 295 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఇప్పుడు అడిలైడ్ ఓవల్‌లో పింక్ బాల్ టెస్టులో మాత్రం తొలి ఇన్నింగ్స్‌లో తడబడింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్ మౌనంగా ఉండగా, ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ విధ్వంసం సృష్టించాడు. ఇక బౌలింగ్ ప్రారంభించిన భారత్.. వికెట్ల కోసం తహతహలాడుతున్నారు. ఈ క్రమంలో మహ్మద్ సిరాజ్ తన బంతులలో ఆసీస్ బౌలర్లకు దడపుట్టిస్తున్నాడు. ఇందులో ఓ బంతి సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. అడిలైడ్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు వికెట్ల కోసం కష్టపడుతున్నారు. జస్ప్రీత్ బుమ్రాకు ఏకైక వికెట్ దక్కింది. హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్‌ల వికెట్ల కాలమ్ ఖాళీగా ఉంది. అయితే, సిరాజ్ తన బంతితో చర్చను వేడెక్కించాడు. ఒక వైరల్ వీడియోలో మీరు సిరాజ్ గంటకు 181.6 కిలోమీటర్ల వేగంతో బంతిని బౌలింగ్ చేయడాన్ని చూడొచ్చు. ఈ సంఘటన సిరాజ్ 10వ ఓవర్ అంటే ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 25వ ఓవర్ సమయంలో ఇది చోటు చేసుకుంది. క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు ఏ బౌలర్ కూడా గంటకు 162 కిలోమీటర్ల వేగంతో బంతిని వేయలేకపోయాడు. గంటకు 181.6 కి.మీ వేగంతో బౌలింగ్ చేయడం ఇందులో చూడొచ్చు. అయితే, సిరాజ్ ఈ బాల్ డెలివరీ సమయంలో, స్పీడ్ గన్‌లో లోపం ఏర్పడి ఉండవచ్చు. దాని కారణంగా బంతి వేగం తప్పుగా చూపించినట్లు తెలుస్తోంది. క్రికెట్ మ్యాచ్‌లలో స్పీడ్ గన్‌లు పనిచేయకపోవడం కొత్త విషయం కాదు. ప్రపంచ క్రికెట్‌లో అత్యంత వేగంగా బంతి వేసిన రికార్డు పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ పేరిట ఉంది. ఆ సమయంలో, అక్తర్ తన పదునైన బౌలింగ్‌తో ప్రతి బ్యాట్స్‌మన్‌లో భయాన్ని సృష్టించాడు. 2003 వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌తో ఆడుతున్నప్పుడు అతను గంటకు 161.3 కిలోమీటర్ల వేగంతో బంతిని వేశాడు. అతని ఈ రికార్డు 21 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉంది. అదే ఓవర్‌లో అక్తర్ గంటకు 153.3, 158.4, 158.5, 157.4, 159.5 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయడం గమనార్హం. బ్యాట్స్‌మెన్ నిక్ నైట్ ముందున్నాడు. అక్తర్ ఈ ఓవర్ మెయిడిన్ ఓవర్ బౌలింగ్ చేయడం గమనార్హం.



## మిచెల్ మార్ష్ వికెట్ విషయంలో వివాదం

అడిలైడ్ టెస్టులో థర్డ్ అంపైర్ నిర్ణయం సంచలనం సృష్టించింది. పెర్త్ టెస్టు తర్వాత మరోసారి టీమ్‌ఇండియాపై చెత్త నిర్ణయాలు తీసుకుంటుందంటూ ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి, పింక్ బాల్ టెస్ట్ రెండో రోజున, అశ్విన్ వేసిన బంతికి మిచెల్ మార్ష్ ఎల్‌బిడబ్ల్యూ అప్పీల్ చేశారు. దానిని ఫీల్డ్‌లో ఉన్న అంపైర్ నాటౌట్‌గా ప్రకటించాడు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా భారత జట్టు డీఆర్ఎస్‌ను ఉపయోగించినప్పటికీ విజయం సాధించలేదు. ఎందుకంటే, సరైన విచారణ లేకుండానే థర్డ్ అంపైర్ మార్ష్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాడు. అంపైర్ నిర్ణయంతో భారత ఆటగాళ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 64వ ఓవర్లో మార్ష్ వికెట్ పడటంతో వివాదం నెలకొంది. ఈ ఓవర్ నాలుగో బంతికి ఎల్‌బీడబ్ల్యూ కోసం అప్పీల్ వచ్చింది. టీమ్ ఇండియా సమీక్షించినప్పుడు, థర్డ్ అంపైర్ స్నికో మీటర్‌ను మాత్రమే తనిఖీ చేశాడు. ఏకకాలంలో వచ్చిన శబ్దం కారణంగా, బంతి ముందుగా మార్ష్ బ్యాట్‌కు తగిలిందని భావించాడు. ఈ విషయంలోనే వివాదం నడుస్తోంది. ప్రోటోకాల్ ప్రకారం, ఇటువంటి పరిస్థితులలో బాల్ ట్రాకింగ్, అల్ట్రా ఎడ్జ్ గమనించాల్సి ఉంటుంది. కానీ, థర్డ్ అంపైర్ దానిని తనిఖీ చేయలేదు. ఈ నిర్ణయంపై వ్యాఖ్యాతలు కూడా ఆశ్చర్యపోయారు.

## బీసీసీఐ నిర్ణయానికి యూసుఫ్ పఠాన్ మద్దతు

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) వచ్చే ఏడాది ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును పాకిస్తాన్‌కు పంపకూడదన్న నిర్ణయానికి మాజీ ఆల్‌రౌండర్ యూసుఫ్ పఠాన్ పూర్తి మద్దతు తెలిపారు. యూసుఫ్, భారత్‌ను 2011 ప్రపంచకప్, 2007 టీ20 ప్రపంచకప్ విజయాల్లో కీలక పాత్ర పోషించిన ఆటగాడు, ఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ బీసీసీఐ ఆటగాళ్ల భద్రతను ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యంగా చూసుకుంటుందని కొనియాడాడు. "బీసీసీఐ ఎల్లప్పుడూ ఆటగాళ్ల భద్రతను, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుంటుంది. కాబట్టి బోర్డు తీసుకున్న ఏ నిర్ణయం అయినా ఈ రెండు అంశాలకే అనుగుణంగా ఉంటుంది," అని యూసుఫ్ అన్నారు. ఇదిలా ఉండగా, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మొత్తం టోర్నమెంట్‌ను పాకిస్తాన్‌లో నిర్వహించాలన్న దృఢసంకల్పంతో ఉన్నది. కానీ తాజా పరిణామాలు ఈ నిర్ణయంపై కొంత మార్పు తెచ్చే అవకాశాలు చూపుతున్నాయి. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ , పీసీబీ 2027 వరకు జరిగే టోర్నమెంట్లలో హైబ్రిడ్ మోడల్‌ను అనుసరించేందుకు



సూత్రప్రాయంగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు నివేదికలు వెలువడినాయి. ఈ హైబ్రిడ్ మోడల్ ప్రకారం, రెండు దేశాలు తటస్థ వేదికపై తమ ఆటలను ఆడే అవకాశం ఉంటుంది.





## మైదానంలో ట్రావిస్ హెడ్‌తో సిరాజ్ ఘర్షణ

అడిలైడ్‌లో భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న పింక్ బాల్ టెస్టు రెండో రోజు మహ్మద్ సిరాజ్, ట్రావిస్ హెడ్ తలపడ్డారు. మైదానం మధ్యలో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. అయితే భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్‌లో ఇలాంటి చిత్రాలు కనిపించడం మామూలే. అయితే, అడిలైడ్‌లో సిరాజ్, హెడ్ ఒకరినొకరు ఆగ్రహంతో ఊగిపోవడానికి ఓ కారణం ఉంది. ఈ గొడవ తెలియాలంటే ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లోని 82వ ఓవర్‌లో ఏం జరిగిందో చూడాల్సిందే. సిరాజ్ వేసిన ఓవర్లో 4 బంతుల్లో వాతావరణం అంతా మారిపోయింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 82వ ఓవర్ వేయడానికి వచ్చిన సిరాజ్ వేసిన తొలి బంతికి ట్రావిస్ హెడ్ ఫోర్ కొట్టాడు. ఆ తర్వాత రెండో బంతికి అతను రన్ చేయలేకపోయాడు. సిరాజ్ వేసిన ఈ ఓవర్ మూడో బంతికి హెడ్ సిక్స్ కొట్టాడు. ఆ తర్వాత నాలుగో బంతికి సిరాజ్ వికెట్లను చెదరగొట్టాడు. ఆ తర్వాత సిరాజ్ ఆవేశంలో ఊగిపోయాడు. ఈ క్రమంలో హెడ్ కూడా ధీటుగా సిరాజ్ వైపు చూస్తూ ఏదో అన్నాడు. ఈ క్రమంలో ఇద్దరు ఆటగాళ్లు ఒకరినొకరు చూసుకుంటూ దూకుడుగా కనిపించారు. భారత్‌పై హెడ్‌కి ఉన్న ప్రేమ ప్రపంచ క్రికెట్‌లో ప్రసిద్ధి చెందింది. అడిలైడ్‌లో కూడా అతను టీమ్ ఇండియాపై సెంచరీతో చెలరేగాడు. అడిలైడ్ టెస్టులో, అతను 141 బంతుల్లో 17 ఫోర్లు, 4 సిక్సర్లతో 140 పరుగులు చేశాడు. భారత్‌పై చివరి 6 ఇన్నింగ్స్‌ల్లో ఇది అతనికి రెండో సెంచరీ, నాలుగో ఫిఫ్టీ ప్లస్ స్కోరు. ట్రావిస్ హెడ్ సెంచరీతో ఆస్ట్రేలియా తన మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ స్కోర్‌ను దాటడమే కాకుండా భారీ ఆధిక్యాన్ని కూడా సాధించింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు చేసింది. అడిలైడ్ టెస్టులో ఇంకా 3 రోజుల ఆట మిగిలి ఉంది. ఈ మ్యాచ్ ఫలితం తేలిపోతుందని ఇప్పటికే అర్థమైంది. రెండో రోజు మూడో సెషన్‌లో ఆస్ట్రేలియా 337పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో సిరాజ్, బుమ్రా తలో 4 వికెట్లు పడగొట్టారు.

## డే/నైట్ టెస్ట్ చరిత్రలోనే అత్యంత వేగంగా శతకం

### చరిత్ర సృష్టించిన ట్రావిస్ హెడ్

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ చరిత్ర సృష్టించాడు. డే/నైట్ టెస్ట్ చరిత్రలోనే అత్యంత వేగంగా శతకం బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా టీమిండియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న పింక్ బాల్ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ 111 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకొని ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో తన పేరిట ఉన్న రికార్డ్‌ను తనే తిరిగ రాసాడు. 2022లో ఇంగ్లండ్‌తో హెూబర్ట్ వేదికగా జరిగిన పింక్ బాల్ మ్యాచ్‌లో 112 బంతుల్లో శతకం సాధించాడు. పింక్ బాల్ టెస్ట్‌ల్లో అత్యంత వేగంగా శతకం బాదిన టాప్-3 బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ ఉన్నాడు. వెస్టిండీస్‌తో ఓవల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 125 బంతుల్లో ట్రావిస్ హెడ్ శతకం సాధించాడు. పింక్ బాల్ టెస్ట్



చరిత్రలోనే అత్యధిక సెంచరీలు బాదిన రెండో ఆసీస్ బ్యాటర్‌గా ట్రావిస్ హెడ్ రికార్డ్ సాధించాడు.

CINEMA
ఆదివారం 8 డిసెంబర్ 2024
ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News






# ఇంకేప్పుడు నటించొద్దు అన్నారు..? : రష్మిక

'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో అభినందనలు అందుకుంటున్న అందాల రష్మిక.. తన తాజా ఇంటర్వ్యూ ద్వారా ఆనందాన్ని వ్యక్తంచేస్తూ.. పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. "శ్రీవల్లి' లాంటి పాత్ర చేసినందుకు నన్నందరూ మంచి నటి అని మెచ్చుకుంటున్నారు. కానీ నా స్కూల్ టైమ్‌లో ఓసారి స్టేజ్ షో చేశా. అది ఎవరికీ నచ్చలేదు. కొందరైతే.. 'ఇంకెప్పుడూ నటించకు' అని ఉచిత సలహా కూడా పారేశారు' అంటూ అందంగా నవ్వేసింది రష్మిక. ఇంకా చెబుతూ 'పదిమందిలో ఉన్నప్పుడు అక్కడ నన్నెవరూ నవ్వుతూ పలకరించకపోతే.. ఆ ప్రదేశంలో నేనుండలేను. అది నా బలహీనత. అంతేకాదు, కొన్ని రూమర్ల వల్ల కూడా కన్నీరు పెట్టుకున్న సందర్భాలున్నాయి. నా రెమ్యునరేషన్ గురించి ఏవేవో రాశారు. నిజానికి డబ్బు గురించి అస్సలు పట్టించుకోను. తొలి సినిమాకు తీసుకున్న పారితోషికం కేవలం రెండున్నర లక్షలు. నాకు క్యారెక్టర్ ముఖ్యం. అయితే.. డబ్బు తక్కువ ఇచ్చినా పర్లేదు కానీ.. ఫ్రీగా మాత్రం చేయకూడదనేది నా పాలసీ' అని చెప్పారు 'ఓ మంచి బయోపిక్‌లో నటించాలి. అలాగే.. 'బాహుబలి'లో దేవసేన లాంటి పాత్ర చేయాలి. ఈ రెండు కోరికలు ఎప్పుడు తీరతాయా అని ఎదురు చూస్తున్నా' అని తెలిపారు రష్మిక. ప్రస్తుతం రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్, కుబేర, సికిందర్, ఛావా, థామ చిత్రాల్లో నటిస్తూ బిజీబిజీగా ఉన్నది.

# పుష్ప 2కు అండగా నిలిచిన జాన్వీకపూర్

అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమాకు హాలీవుడ్ చిత్రం ఇంటర్‌స్టెల్లార్ సినిమాకు సంబంధించి ఉత్తరాదిలో వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలాన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఇంటర్‌స్టెల్లార్. 2014లో విడుదలైన ఈ చిత్రం హాలీవుడ్‌లోనే కాకుండా ఇండియాలోను మంచి కలెక్షన్లు సాధించింది. అయితే ఈ సినిమా 10 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మేకర్స్ రీ రిలీజ్ ప్లాన్ చేశారు. సైన్స్ ఫిక్షన్ వదిలేసి మాస్ సినిమాలకు ఎంకరేజ్ చేస్తున్నారని కొందరూ కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ స్పందిస్తూ.. 'పుష్ప2' సినిమాకు మద్దతుగా నిలిచింది. జాన్వీ మాట్లాడుతూ.. 'పుష్ప 2' కూడా ఒక సినిమానే కదా.. ఇంటర్‌స్టెల్లార్ సినిమాతో ఈ సినిమాను పోలుస్తూ ఎందుకు తక్కువ చేస్తున్నారు. ఏ హాలీవుడ్ సినిమాను మీరు సపోర్ట్ చేస్తున్నారో వాళ్లే ఇప్పుడు ఇండియన్ సినిమాల గురించి చర్చించుకుంటున్నారు.. ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ మనం మాత్రం మన సినిమాలను తక్కువ చేసుకుంటూ మనల్ని మనమే అవమానించుకుంటూ ఉండిపోతున్నాం. ఇలాంటివి చూసినప్పుడు బాధగా ఉంటుంది అంటూ జాన్వీ రాసుకొచ్చింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.



# సాయిపల్లవితో నటించాలంటే భయం : చైతన్య

టాలీవుడ్ అగ్ర కథానాయికలలో సాయిపల్లవి ఒకరు. భానుమతి హైబ్రిడ్ పిల్లా అంటూ ఫిదా సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే కుర్రకారు మనసులను దోచుకుంది ఈ భామ. అనంతరం మిడిల్ క్లాస్ అబ్బాయి, పడి పడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరా య్, విరాట పర్వం తదితర చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమాలో నటిస్తుంది. అయితే రీసెంట్‌గా ఒక టాక్ షోలో పాల్గొన్న నాగ చైతన్య సాయి పల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. దగ్గుబాటి హోస్ట్‌గా చేస్తున్న టాక్ షో ది రానా దగ్గుబాటి షో. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారమవుతున్న ఈ షోలో రీసెంట్‌గా నాగ చైతన్య గెస్ట్‌గా వచ్చాడు. అయితే షోలో భాగంగా రానా సాయి పల్లవి గురించి అడు గగా.. చైతూ మాట్లాడుతూ.. సాయిపల్లవితో నటించాలి అన్న.. డాన్స్ చేయాలన్న భయం వచ్చేస్తది బావ (రానా). నువ్వు సాయిపల్లవితో విరాట పర్వం సినిమా చేసి ఒక్క సాంగ్ కూడా పెట్టకుండా భలే తప్పించు కున్నావు. కానీ నాకు అలా లేదు తనతో చేసేటప్పుడు నేను బానే చేస్తున్నానా అని సందేహం వస్తుంది అంటూ నాగ చైతన్య చెప్పుకొచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986